ప్రజాశక్తి

గురువారం 13 మార్చి 2025 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

గృహ నిర్మాణానికి అదనపు ఆర్థిక సాయం

కలెక్టర్ తమీమ్అన్సారియా

8లో

విద్యార్థుల భవిష్యత్తు కోసమే పోరాటం

- ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి
- వైసిపి ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద 'యువత పోరు'

8లో

'వెలిగొండ'పై

సన్నగిల్లుతున్న ఆశలు

- మార్కాపురంలో సిఎం చంద్రబాబు సాదాసీదా హామీ
- ఇప్పట్లో ఆ స్థాయిలో నిధులు కేటాయించే పరిస్థితి లేకనే..
- సుంకేసులలో నిర్వాసితుల సమస్యలు తెలుసుకున్న సిపిఎం

సుంకేసులలో నిర్వాసితులతో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మాబు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

'వెలిగొండ'పై ఇప్పుడు పాలక పక్షంలోనే ఆశలు సన్నగిల్లుతున్నాయి. కనీసం వచ్చే నాలుగేళ్ల లోనైనా పూర్తి చేయగలమా? లేదా? అనే సంశయనంలో పడ్డారు. ఎందుకంటే మార్కాపురంలో సిఎం చంద్రబాబు దీనిపై సీరియస్‌గా లేరనే చర్చ సాగుతోంది. ఎప్పటి లాగే సాదాసీదాగా ఇచ్చిన హామీతో ఈ ప్రాజెక్టు ఆశలు నెరవేరుతాయా? లేదా? అన్న సందేహంలో పడ్డారు. ఇక జరిగేలా లేదంటూ పాలకపక్ష నేతలు నిరాశ చెందుతున్నారు. ఇచ్చిన కీలకమైన రెండు హామీల్లో కనీసం ఒకటైనా అమలు చేస్తే జనంలో ఆ స్పందన వేరుగా ఉంటుందని భావిస్తున్నారు. ఇక చేయరనే భావన జనంలో పెరిగాక ఆ నష్టం నుంచి బయటపడటం అంత సులువు కాదని భావిస్తున్నారు. ఎందుకంటే ఇంకా రూ.4 వేల కోట్లు కేటాయించాలి. నిర్వాసితులకూ భారీగా నిధులు ఇవ్వాలి. ప్యాకేజీలకే రూ.880 కోట్లు కావాలని అంచనా వేశారు. సొరంగాల్లో 2 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తొలగించాల్సి ఉంది. కాలువలూ పూర్తి కాలేదు. తవ్వినవి దెబ్బతిన్నాయి. వీటిన్నింటినీ ▶ 3లో

మూడో రోజూ కిలో రూ.280

5లో

ఉపాస్ హార్ట్ కేర్ సెంటర్

ఉపాస్ హాస్పిటల్స్ రెండవ శాఖ ప్రారంభం

ఉపాస్ హార్ట్ కేర్ సెంటర్

పేద మరియు మధ్య తరగతి ప్రజలకు మన ఉపాస్ హార్ట్ కేర్ సెంటర్ నుండి డా॥ ఎన్.టి.ఆర్ వైద్య సేవలు ప్రారంభం

అత్యుత్తమ వైద్య సేవలు

- ✓కార్డియాలజీ
- ✓ఆర్థోపెడిక్స్
- ✓జనరల్ సర్జరీ
- ✓న్యూరాలజీ
- ✓న్యూరో సర్జరీ
- ✓నెఫ్రాలజీ
- ✓అనస్థీషియా
- ✓పీడియాట్రిక్ సర్జరీ
- ✓పీడియాట్రిక్స్
- ✓పాలీ ట్రామా
- ✓కార్డియో థొరాసిక్ సర్జరీ
- ✓జెనిటో యూరినరీ సర్జరీ
- ✓ENT (ఈ ఎన్ టీ)

24/7 అత్యవసర వైద్య సేవలు

మరింత సమాచారం కొరకు సంప్రదించండి:
7207950541 | 7207950542 | 7207950543

ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్

నియర్ బచ్చల బాలయ్య కళ్యాణ మండపం, రైల్వే స్టేషన్ రోడ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 523001

కీర్తిశేషులు మొలకలపల్లి వెంకటేశ్వర్లు గారు

జననం: 01-01-1971 మరణం: 25-02-2025

అశ్రుతాంజలి

మంచి మనస్సుతో అందరి మనస్సులు
ఆకట్టుకొని అందరూ నా వాళ్ళని,
అందరికీ ప్రేమను పంచిన మీరు భౌతికముగా
మా వద్దలేకున్నా, మీ జ్ఞాపకాలు మాకు
చిరస్థాయిగా ఉంటాయని అనుక్షణం స్మరించుకుంటూ
నిరంతరం మీ జ్ఞాపకాలతో....

అక్క - బావ : నల్లూరి అంజమ్మ - కృష్ణయ్య
కూనంనేనివారిపాలెం

మేనల్లుడు : నల్లూరి శిరిల్‌బాబు - శివరంజని
Software, Hydarabad

మేనకోడలు : పమిడి శిరిషా - శంకర్
కూనంనేనివారిపాలెం, చీమకుర్తి(మం)

గమనిక : 13-03-2025 గురువారం మధ్యాహ్నం ముక్తినూతలపాడు గ్రామంలో నందు పెద్దకర్మ జరుగునని తెలియజేయడమైనది.

Notice Under Order 5, Rule 1&5 of C.P.C
శ్రీదరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No.251/2023

దుగ్గెంపూడి వెంకటసుబ్బయ్య ...వాది
Vs
ప్రత్తి చిన్న వెంకటస్వామి .. ప్రతివాది

ప్రతివాది:
ప్రత్తి చిన్న వెంకటస్వామి తండ్రి వెంకటనారాయణ, R/o రామాపురం గ్రామం, దొనకొండ మండలం, ప్రకాశం జిల్లా

పై నెంబరున వాది మీపై దావా పరిహార నిమిత్తం దావా దాఖలు చేయగా శ్రీకోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం తేదీ:28-04-2025నకు వాయిదా వేసినారు. గాన మీరు వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు స్వయంగా గాని, లాయర్ గారి ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై నీఆక్షేపణలు తెలియచేసుకోనగలరు. లేనియెడల నీపరోక్షమున దావా తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ: 28-04-2025

ఇట్లు
మానం రామాంజనేయులు,
వాదితరపు న్యాయవాది,
దరిశి, ప్రకాశం జిల్లా.
సెల్ : 9032270354

Notice Under Order 5, Rule 1&5 of C.P.C
శ్రీదరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No.101/2023

గుర్రం బాలకృష్ణ ...వాది
Vs
బొల్లా శేషయ్య ...ప్రతివాది

ప్రతివాది :
బొల్లా శేషయ్య, తండ్రి పెదనాగయ్య
R/o త్రిపుర సుందరిపురం గ్రామం,
దర్శి మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరున వాది మీపై దావా పరిహార నిమిత్తం దావా దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం తేదీ:22-04-2025నకు వాయిదా వేసినారు. గాన మీరు వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు స్వయంగా గాని, లాయర్ గారి ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరై నీ ఆక్షేపణలు తెలియచేసుకోనగలరు. లేనియెడల నీ పరోక్షమున దావా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ: 22-04-2025

ఇట్లు
మానం రామాంజనేయులు,
వాదితరపు న్యాయవాది,
దరిశి, ప్రకాశం జిల్లా.
సెల్ : 9032270354

NOTICE UNDER ORDER 21 RULE 54(IA) CPC
మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
EP No. 71/2024
in
OS No. 295/2022

Between:-
రాజా లిఖిత్ సిదార్థ
Rep. by his next friend guardian father
రాజా చరణ్ కుమార్ ....DHR
మరియు
మువ్వల సుబ్రమణ్యం ....JDR

To
మువ్వల సుబ్రమణ్యం S/o లేటు ఆంజనేయులు
డోర్ నెం.12-31, పర్చూరు, బాపట్ల జిల్లా.

పై నంబరు గల EP ని మీపై దాఖలు చేసి మీకు ఎన్ని మార్లు నోటీసులు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది.20-03-2025న ఉదయం 10.30ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గాని వకీలు గారి ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమున పిటీషన్ విచారించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేది :- 20-03-2025

ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH శ్రీ రమణి
న్యాయ వాదులు, పర్చూరు.

NOTICE UNDER ORDER 21 RULE 54-(IA) CPC
మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
EP No. 72/2024
in
OS No.267/2022

Between:-
ఆరుమూరి జ్యోతి ....DHR
మరియు
మువ్వల సుబ్రమణ్యం .... JDR

To
మువ్వల సుబ్రమణ్యం S/o లేటు ఆంజనేయులు
డోర్ నెం. 12-31, పర్చూరు, బాపట్ల జిల్లా,

పై నంబరు గల EPని మీపై దాఖలు చేసి మీకు ఎన్ని మార్లు నోటీసులు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది.20-03-2025న ఉదయం 10.30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గాని వకీలు గారి ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది లేనియెడల మీ పరోక్షమున పిటీషన్ విచారించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేది :- 20-03-2025

ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH శ్రీ రమణి
న్యాయ వాదులు, పర్చూరు.

మహాజన సభ సమావేశపు ప్రకటన

ఇందు మూలముగా ది పెద్దారవీడు వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్. రిజిష్టర్ నెం. ఓ.ఎ-61 పెద్దారవీడు. పెద్దారవీడు మండలం, ప్రకాశం జిల్లా యొక్క సంఘం సభ్యులందరికీ తెలియుజేయునది ఏమనగా మన సంఘం నకు చెందిన క్రింద పేర్కొనిన అజెండాలోని అంశలముల మీద చర్చించుటకు తేదీ: 25-03-2025 మంగళవారం ఉదయం 11గంటలకు సంఘం ఆవరణలో జరగబోవు మహాజన సభ సమావేశమునకు సభ్యులందరూ తప్పక హాజరు కావాల్సిందిగా కోరడమైనది.

ఎజెండా:
1) సంఘమునకు సంబంధించిన లాభ నష్టముల ఖాతాల గురించి చర్చించుట గురించి.
2) సంఘంలో ఉన్నటువంటి అన్ని రకములు వాయిదా మీరిన అప్పులపై లీగల్ చర్యలు తీసుకొనుట గురించి.
3) కంప్యూటరైజేషన్‌లో భాగంగా మన సంఘం నందు సభ్యత్వం కలిగివున్న వారి యొక్క 'కెవైసి' వివరాలు ఇవ్వవలసివున్నది. ఈ వివరములు లేని యెడల వారిని 'ఇన్‌యాక్టివ్' మెంబర్లుగా పరిగణించి వారి యొక్క సభ్యత్వం పూర్తిగా తొలగించబడును. కావున ఈ సమావేశంను దృష్టిలో ఉంచుకుని సభ్యత్వం కొనసాగించుకొనవలసిన వారు కెవైసి వివరాలు తప్పక ఇవ్వవలసినదిగా కోరడమైనది.
4) సంఘం పర్సన్-ఇన్-చార్జి గారి అనుమతితో ఇతర అంశముల గురించి చర్చించుట గురించి.

ఇట్లు
ఎం.రమాదేవి గారు
అఫిషియల్ పర్సన్ ఇన్‌చార్జి
పెద్దారవీడు పిఏసిఎస్
పెద్దారవీడు మండలం, ప్రకాశం జిల్లా.

సర్టిఫికెట్లు పోయినవి

పెద్దదోర్నాల మండలం, గంటవానిపల్లి గ్రామానికి చెందిన పార్శపు సుమనశ్రీ, తండ్రి: జయప్రకాష్‌నాయుడు నకు చెందిన 10వ తరగతి ఒరిజినల్ మార్కుల జాబితా గంటవానిపల్లి నుండి దోర్నాలకు ఆటోలో వస్తుండగా మార్గ మధ్యలో ఈ నెల 10-03-2025వ తేదీన పోయినవి. రోల్ నెం: 2317120280. ఎవరికైనా దొరికిన యెడల తమకు అందజేయగలరు.

పార్శపు సుమనశ్రీ
తండ్రి: జయప్రకాష్‌నాయుడు
సెల్: 8096717100.

ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి-గిద్దలూరు

పట్టణంలోని కాశినాయన కుంటలో బుధవారం నగర పంచాయతీ అధికారులు ఆక్రమణల తొలగింపు చేపట్టారు. ఇక్కడ కబ్జాలను తొలగించవలసిందిగా పట్టణ వాసులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా కలెక్టర్ ఆధ్వర్యంలో త్రీమెన్ కమిటీ ద్వారా కుంట ఆక్రమణలను గుర్తించారు. అనంతరం ఆక్రమణలను టీపీబీఓ ఎం రాజారెడ్డి ఆధ్వర్యంలో తొలగింపులు చేపట్టారు.

శ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.No.12/2021
O.S.No.175/2018

ఇమ్మడిశెట్టి లక్ష్మీనాగేశ్వరరావు ...డిక్రీ హెూల్డర్
Vs
తిరివీది సుధారాణి వగైరాలు... జడ్జిమెంట్ డేటార్స్

JDRs 1to 3:
1. తిరివీది సుధారాణి భర్త లేట్ పెద వెంకటేశ్వర్లు.
2. తిరివీది విద్యాసాగర్ తండ్రి లేట్ వెంకటేశ్వర్లు.
3. తిరివీది సత్యన్నారాయణ తండ్రి లేట్ వెంకటేశ్వర్లు JDRs 1to 3 are R/o డోర్ నెం.10-464-H -1, విజయ టాకీస్ రోడ్డు, మార్కాపురం టౌన్, మార్కాపురం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు అమలు దరఖాస్తులో డిక్రీ హెూల్డర్ మీపై అమలు దరఖాస్తు పరిహార నిమిత్తం అమలు దరఖాస్తు దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం తేదీ: 24-04-2025 నకు వాయిదా వేసినారు. గాన మీరు వాయిదా రోజు ఉదయం 10.30గంటలకు స్వయంగా గాని, లాయర్ ద్వారా గాని, పై కోర్టు వారి ఎదుట హాజరై నీ ఆక్షేపణలు తెలియ చేసుకొనగలరు. లేనియెడల నీ పరోక్షమున దావా తీర్మానించబడునని తెలియ చేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ: 22-04-2025

ఇట్లు
మానం రామాంజనేయులు,
వాదితరపు న్యాయవాది,
దరిశి, ప్రకాశం జిల్లా.
సెల్ : 9032270354

శ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.No.16/2023
O.S.No.46/2020

మాణిక్యం నారాయణమ్మ ... డిక్రీహెూల్డర్
Vs
తిరివీది సుధారాణి వగైరాలు... జడ్జిమెంట్ డేటార్స్

JDRs 1 to 3:
1. తిరివీది సుధారాణి భర్త లేట్ పెద వెంకటేశ్వర్లు.
2. తిరివీది విద్యాసాగర్ తండ్రి లేట్ వెంకటేశ్వర్లు.
3. తిరివీది సత్యన్నారాయణ తండ్రి లేట్వెంకటేశ్వర్లు
JDRs 1to 3 are R/o డోర్ నెం.10-464-H -1, విజయ టాకీస్ రోడ్డు, మార్కాపురం టౌన్, మార్కాపురం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు అమలు దరఖాస్తు లో డిక్రీ హెూల్డర్ మీపై అమలు దరఖాస్తు పరిహార నిమిత్తం అమలు దరఖాస్తు దాఖలు చేయగా శ్రీకోర్టువారు మీకు నోటీసు నిమిత్తం తేదీ: 24-04-2025 నకు వాయిదా వేసినారు. గాన మీరు వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు స్వయంగా గాని, లాయర్ ద్వారా గాని, పై కోర్టు వారి ఎదుట హాజరై నీ ఆక్షేపణలు తెలియ చేసుకొనగలరు. లేనియెడల నీ పరోక్షమున దావా తీర్మానించబడునని తెలియ చేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ: 22-04-2025

ఇట్లు
మానం రామాంజనేయులు,
వాదితరపు న్యాయవాది,
దరిశి, ప్రకాశం జిల్లా.
సెల్ : 9032270354

గ్రామపంచాయితీ కార్యాలయం - దేవాంగపురి
బహిరంగ వేలం నోటిసు

ఆర్.ఓ.సి.నెం.08/2025 **తేది: 12:03:2025**

1.దేవాంగపురి గ్రామ పంచాయతీకి చెందిన 2025-26 అనగా తేది. 01.04.2025 నుండి 31.03.2026 వరకు కూరగాయల మార్కెట్టు దినసరి రుసుములు వసూలు చేసుకొను హక్కు పొందుటకు	వేలం జరుగు 17.03.2025 ఉదయం 11.00 లకు	కూరగాయల మార్కెట్టు 2,00,000/సాల్వేన్సు బ్యాంకు గ్యారంటి/లేక రూ.2,00,000/- నగదు మరియు ధరావత్తు రూ.50,000/- లు వేలం జరుగు సమయంలో అందజేయవలేను.
2.దేవాంగపురి గ్రామ పంచాయితీకి చెందిన 2025-26 అనగా తేదీ. 01.04.2025 నుండి 31.03.2026 జంతువదశాలల దినసరి రుసుములు వసూలు చేసుకొను హక్కు పొందుటకు	వేలం జరుగు 17.03.2025 ఉదయం 11.00 లకు	జంతువధశాలలు 1,80,000/సాల్వేన్సు బ్యాంకు గ్యారంటీ/లేక రూ. 1,80,000/- నగదు మరియు ధరావత్తు రూ.50,000/- లు వేలం జరుగు సమయంలో అందజేయవలేను.
3.దేవాంగపురి గ్రామ పంచాయతీకి చెందిన 2026-27 అనగా తేది. 01.04.2025 నుండి 31.03.2027 వరకు సందాయతీ పరిధిలో గల కూరగాయల మార్కెట్ ప్రక్కన ఉన్న దక్షణం వైపు పాపు నెం.1	వేలం జరుగు 17.03.2025 ఉదయం 11.00లకు	ప్రతి షాపు రూ.50,000/- సాల్వేన్సుబ్యాంకు గ్యారంటి/లేక రూ.50,000/- నగదు మరియు ధరావత్తు రూ.10,000/- లు ప్రతి షాపుకి వేలం జరుగు సమయంలో అందజేయవలేను.
4.దేవాంగపురి గ్రామ పంచాయతీకి చెందిన 2025-27 65 50 50.01.04.2025 నుండి 31.03.2027 వరకు గ్రామ పంచాయతీ పరిధిలో గల కూరగాయల మార్కెట్ ప్రక్కన ఉన్న దక్షణం వైపు పాపు నెం.2	వేలం జరుగు 17.03.2025 ఉదయం 11.00లకు	ప్రతి షాపు రూ.50,000/- సాల్వేన్సు బ్యాంకు గ్యారంటి/లేక రూ.50,000/- నగదు మరియు ధరావత్తు రూ.10,000/-లు ప్రతి షాపుకి వేలం జరుగు సమయంలో అందజేయవలేను.

గ్రామ పంచాయతీ కార్యాలయము నందు జరుగు వేలం పాట వివరములు/ నిబంధనలు కార్యాలయము పని దినములలో పంచాయతీ కార్యదర్శి/జూనియరు సహాయకులు వారి నుండి అడిగి తెలుసుకోనవచ్చును.

యం.శ్రీనివాసరావు
పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ,
దేవాంగపురి.

గమనిక:- బహిరంగ వేలము పాటలు వాయిదా వేయు అధికారము పంచాయతీ కార్యదర్శి వారికి కలదు.

కోర్టు వారి సమనులు
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, అద్దంకి వారి కోర్టులో
O.S.No: 250/2004

బిట్వీన్
కొత్తమాసు యజ్ఞ నారాయణ గుప్తా,
మరియు ఇతరులు .... వాదులు
మరియు
మేడికొండ నరసింహారావు మరియు ఇతరులు
....ప్రతివాదులు

To
ప్రతివాదులు 10, మరియు 12.
10) కాకాని శివమ్మ, భర్త హనుమంతరావు, మండపము ఎదురు రోడ్డు, కాకానిపాలెం, అద్దంకి టౌన్.
12) రామిశెట్టి శ్రీదేవి, భర్త నరసింహారావు, S.B.I. కాలనీ, అద్దంకి టౌన్.

ప్రతివాదులు అయిన మీపై వాదులు అయిన కొత్తమాసు యజ్ఞ నారాయణ గుప్తా, మరియు ఇతరులు అనువారు, మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, అద్దంకి వారి కోర్టులో, ఒ.యస్.నం.250/2004, దావా వేయగా, ప్రతి వాదులు 10, మరుయు 12. అయిన మీకు అనేక పర్యాయములు దావాసమనులు పంపినను తీసు కోనకుండా కాలయాపన చేయుచున్నదున కోర్టు వారు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు దావా సమనులు జారిచేయమని ఉత్తర్యులు ఇచ్చియున్నారు కావున తేది:07-04-2025న ఉదయం గం: 10-30ని: లకు మీరు స్వయంగా గాని లేక, మీ తరుపున న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల తెలియజేసుకోనవలయును. లేని యడల సదరు దావాను మీపరోక్షమున విచారించి తీర్మానించ బడునని తెలియజేయదమైనది.

వాయిదా తేది: 07-04-2025.
అద్దంకి
తేది : 12-03-2025 ఇట్లు
నాదెండ్ల దశరథ రామయ్య
వాదులు తరుపు అడ్వకేట్,
అద్దంకి.

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి.నెం: 23/2023
ఇన్
ఓ.ఎస్.నెం: 347/2017

సింగరి సత్యనారాయణ ...... డి.హెచ్.ఆర్
వర్సెస్
తిరివీది పెద్ద వెంకటేశ్వర్లు (చనిపోయిన వ్యక్తి) వారసులు తిరివీది విద్యాసాగర్ మరియు ఇతరులు
..... జె.డి.ఆర్స్

టు,
1) తిరివీది విద్యాసాగర్, తండ్రి: తిరివీది పెద్ద వెంకటేశ్వర్లు, వయసు: 26 సం॥లు,
2) తిరివీది సత్యనారాయణ, తండ్రి: తిరివీది పెద్ద వెంకటేశ్వర్లు, వయసు: 24 సం॥లు,
3) తిరివీది సుధారాణి, భర్త: తిరివీది పెద్ద వెంకటేశ్వర్లు, వయసు: 48 సం॥లు,
పై వారు అందరు హిందువులు, బిఎంపిఎస్ లారీ ట్రాన్స్‌పోర్టు దగ్గర, విజయా టాకీస్ రోడ్డు, మార్కాపురం గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటీషను, డి.హెచ్.ఆర్, జె.డి.ఆర్స్‌పై డిక్రీ బాకీ వసూలు నిమిత్తం కోర్టులో పిటీషను దాఖలు చేయగా, మీ అందరికీ కోర్టు వారు పంపిన నోటీసులు ముట్టని కారణంగా, పేపరు ప్రకటన ద్వారా పిటిషను నోటీసులు జారీ చేయమని ఉత్తర్వులు కోర్టు వారు జారీ చేసియున్నారు. కావున పై వ్యక్తులు అందరూ వాయిదా తేదీ: 15-04-2025న ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా గానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు కేసు తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
వాయిదా: 15-04-2025 **తొమ్మండ్రు హరికృష్ణ**
మార్కాపురం. **అడ్వకేట్, మార్కాపురం.**

'వెలిగొండ'పై సన్నగిల్లుతున్న ఆశలు

(మొదటిపేజీ తరువాయి)

చేపట్టాలంటే చాలా నిధులు కావాలి. ఇప్పట్లో రాష్ట్ర ప్రభుత్వం కేటాయించాలనే ఆలోచనలో కూడా కనిపించడం లేదు. మరో వైపు ఈ ప్రాజెక్టును అప్పటి సిఎం జగన్ ప్రారంభించారు. ఆయన నీళ్లు ఇచ్చామని చెబుతున్నారు? నీళ్లు రాలేదా? అంటూ సిఎం చంద్రబాబు మార్కాపురం సభలో మాజీ సిఎం జగన్‌నుద్దేశించి చమత్కరించారు. తర్వాతైనా ఆయన నిర్దిష్ట సమయం చెప్పలేదు. నిధుల విషయం కూడా స్పష్టత ఇవ్వలేదు. నిర్వాసితులకూ ప్యాకేజీలు త్వరలో ఇస్తామనే మాట కూడా లేదు. తానే దీనికి శంకుస్థాపన చేశానని, తానే పూర్తిచేస్తానని చెప్పారు. ఈ మాట ఆయన సిఎం హోదాలో వచ్చిన ప్రతిసారీ చెప్పిందే.. ఎన్నిసార్లు చెప్పినా నిధులు కేటాయింపులే కీలకం. రెండేళ్లలో పూర్తి చేస్తామని చెప్పిన మంత్రులు దానికి తగ్గ కార్యాచరణ ఇవ్వలేదు. ఈ ఏడాది బడ్జెట్‌లో కనీసం రూ.2 వేల కోట్లు కేటాయించినా వచ్చే ఏడాది మిగతావి కేటాయించడానికి వీలుండేది. ఈ ఏడాది బడ్జెట్‌లో కేవలం రూ.309 కోట్లు చూపారు. ఇవి ఏ అవసరాలూ తీర్చవంటున్నారు. ఇక మార్కాపురం ప్రాంతంలో వెలుగొండ ప్రాజెక్టు అత్యంత కీలకం. దీని కోసం మూడు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్నారు. సిఎం చంద్రబాబు కనీసం ప్రాజెక్టును సందర్శించే కార్యక్రమాన్ని కూడా పెట్టుకోలేదు. అక్కడికి వెళితే ఇబ్బందులు పడతామనే భయం వెంటాడింది. నేతల ప్రయత్నాలు ఫలించలేదు. సభలోనూ ఎవరో ఎంపిక చేసిన ఓ విద్యార్థినితో ఈ ప్రశ్నను అడిగించి.. ఆయన సమాధానం చెప్పడమే విడ్డూరంగా ఉంది. కనీసం ఎమ్మెల్యేతో చెప్పించి దానికి సిఎం చంద్రబాబు ఏం చెప్పాలో దాన్ని చెప్పినా ఎంతో కొంత విశ్వసనీయత ఉండేదనే చర్చ సాగుతోంది. చంద్రబాబు పర్యటన తర్వాత పశ్చిమ ప్రాంత నేతల్లోనే ఆశలు తగ్గాయి. ఇక జరిగేది కాదనే చర్చ సాగుతోంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో పశ్చిమప్రాంత ఎమ్మెల్యేలు కూడా సిఎం చంద్రబాబును వెలిగొండపై గట్టిగా అడిగే పరిస్థితి కూడా కనిపించడం లేదు. పైగా మార్కాపురం సభకు జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులూ హాజరు కాలేదు. ఇన్‌ఛార్జి మంత్రులుగా ఉన్న జిల్లాలకు వెళ్లారు. దీంతో ఇక్కడ కనీసం ఈ విషయాన్ని సిఎంకు నివేదించే సమర్థవంతమైన నేతలు కూడా కరువయ్యారు. ఇక అన్నింటికీ మించి నిర్వాసితులను పూర్తిగా గాలికి వదిలేశారనే చర్చ సాగుతోంది. వాళ్లలో తీవ్ర నిరాశ ఉంది. ప్యాకేజీలు ఇస్తే అక్కడ నుంచి ఖాళీ చేస్తామని చెబుతున్నారు. గత ఐదేళ్ళలోనూ ఇదే ఎదురుచూపులు. ఇప్పుడూ తప్పడం లేదు. ఇంకెన్నాళ్లు అని ఆందోళన చెందుతున్నారు. అక్కడ గ్రామాలను ఖాళీ చేస్తున్నామనే భావనతో రోడ్లు, ఇతర సౌకర్యాలను కూడా వదిలేశారు. గ్రామాల్లో సౌకర్యాలు లేక అధ్వానంగా మారాయి. పంచాయతీలు కూడా ఎటువంటి పనులు చేపట్టలేదు. ఇక వైసిపిలోనూ వెలిగొండపై చర్చ సాగుతోంది. ఈ ప్రాజెక్టును పూర్తి చేయకుండానే ప్రారంభించారు. బడ్జెట్‌లో కేటాయించిన నిధులు ఎలా సరిపోతాయని ప్రశ్నిస్తున్నారు. తాము ఎటూ చేయలేకపోయామని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం కూడా ఏమీ చేయలేదనే భావనలో ఉన్నారు. వాస్తవానికి వెలిగొండపై వైసిపి నేతలు గట్టిగా మాట్లాడలేని స్థితిలోనే ఉన్నారు. ఎందుకంటే ఇప్పటికే దాన్ని ప్రారంభించారు. మళ్లీ పనులు, నిర్వాసితులు గురించి అడగడానికి సంకోచిస్తున్నారు. అందుకే నీళ్లు రాలేదా? అని సిఎం చంద్రబాబు ఎద్దేవా చేశారు. ఏదేమైనా వెలిగొండపై అందరిలోనూ ఆశలు సన్నగిల్లుతున్నాయి. వామపక్షాలు వెలిగొండకు ఈ ఏడాది రూ.2 వేల కోట్లు ఇవ్వాలని ఆందోళనలు చేపడుతున్నాయి.

నిర్వాసితులు మగ్గిపోతున్నారు..

సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె.మాబు

పెద్దారవీడు: వెలిగొండ పరివాహక ప్రాంత ప్రజల అభివద్ధి కోసం, ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారం కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులు సదరు గ్రామాలలో తీవ్రమైన ఈతి బాధలతో జీవనం వెల్లదీస్తున్నారని, వారి సమస్యలను పరిష్కరించకపోవడం, మౌలిక సౌకర్యాలు కల్పించకపోవడంతో నిర్వాసితులు మగ్గిపోతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె.మాబు పేర్కొన్నారు. గ్రామాలలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాలకు విన్నవించిన సందర్భాల్లో మీ గ్రామం ముంపు గ్రామమని, మౌలిక సౌకర్యాలు కల్పించడం కుదరదని అధికారులు చెబుతున్నారని నిర్వాసితులు సిపిఎం నేతల దష్టికి తీసుకెళ్లారు. శ్రీపూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలను అధ్యయనం చేసేందుకు సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె.మాబు, నేతలు బుధవారం సుంకేసుల గ్రామాన్ని సందర్శించి.. వాళ్ళ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 20 సంవత్సరాలుగా నిర్వాసిత గ్రామాల్లో మౌలిక సౌకర్యాలైన మంచినీరు, రోడ్లు, మురుగు కాలువలు, వీధిలైట్లు మొదలగు కనీస సౌకర్యాలు గ్రామాలకు కల్పించడం లేదని నిర్వాసితులు వాపోయారు. ఏ ఒక్క గ్రామంలో కూడా రోడ్లు లేవని, వర్షాకాలం సమయంలో ఇంటికి రోడ్డుకు, తేడా లేని జీవనం గడుపుతున్నారని, వర్షాల సమయంలో ఇంట్లో నుండి బయటకు రావడం కూడా కష్టమని అన్నారు. రైతులకు పంట రుణాలు గానీ, రైతు భరోసా, పొదుపు మహిళలకు డ్వాక్రా రుణాలు తదితర ఎటువంటి సౌకర్యాలు లేక ప్రతి కుటుంబం పీకల్లోతు అప్పుల్లో ఉన్నామని సిపిఎం జిల్లా కార్యదర్శి మాబు దష్టికి తీసుకువచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మాబు మాట్లాడుతూ అత్యంత త్వరగా నిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ పరిహారం చెల్లించి, నిర్వాసితుల సమస్యలు పరిష్కారం చేసి, పునరావాస కాలనీలకు మౌలిక సౌకర్యాలను అభివద్ధి చేయాలని, ప్రభుత్వమే నివాస గహాలు నిర్మించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో గత 10 సంవత్సరములుగా తీవ్రమైన పోరాటాల ఫలితంగా నిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ పెంపుదల జరిగిందన్నారు. యువతీ యువకులకు కటాఫ్ డేటు పెరుగుదల జరగాలంటే మరో పోరాటానికి సిద్ధం కావాలని నిర్వాసితులకు పిలుపునిచ్చారు. ఆయన వెంట సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దగ్గుపాటి సోమయ్య, నిర్వాసితుల సంఘం నాయకులు ఆవుల పాపిరెడ్డి, కాశిరెడ్డి ఉన్నారు.

గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

చెరుకుపల్లిలో ముసాయిదా జాబితాను పరిశీలిస్తున్న రైతులు

ప్రజాశక్తి-పర్చూరు

వ్యవసాయంలో ఆధునిక యంత్ర పరికరాలు వినియోగించడం ద్వారా వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించవచ్చని ఎడిఎ మోహన్‌రావు తెలిపారు. మండల పరిధిలోని గర్నెపూడి, కొల్లా వారిపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడిఎ మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు , గొర్రులు, ట్రాక్టర్ ఇంప్లిమెంట్స్,ట్రాక్టర్ స్ప్రేయర్స్, రొటోవేటర్స్, ప్రాసెసింగ్ యూనిట్స్, దాల్ మిల్స్, టైవాన్ స్ప్రేయర్స్ అందజేస్తున్నట్లు తెలిపారు. బాపట్ల జిల్లా వనరుల కేంద్రం ఎడిఎ రత్నకుమారి మాట్లాడుతూ శనగపంటలో వచ్చే ఎండు తెగుళ్ళ, వేరుకుళ్ళ తెగులు నివారణకు రైతులు తప్పనిసరిగా పంట మార్పిడి విధానాన్ని అమలు చేయాలన్నారు. శనగ పంటకు బదులుగా జొన్న, మొక్కజొన్న, సజ్జ పైరు సాగు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఒ రామమోహన్ రెడ్డి, సర్పంచి రామారావు, విఎఎలు హేమావర్ధిని, నవీన్, ఆదర్శ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

యద్దనపూడి: మండల పరిధిలోని చిమటావారిపాలెం, వింజనంపాడు గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ మేరిమ్మ మాట్లాడుతూ రైతులు తాము పండించిన పంటలు ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలన్నారు. మండలంలో మొత్తం 5421 ఎకరాల్లో రైతులు శనగ పంట సాగు చేసినట్లు తెలిపారు. శనగ పంట కోసిన తరువాత 12 శాతం తేమ మరియు ఇతర నాణ్యత ప్రమాణాలు పాటించి రైతు సేవ కేంద్రాల వద్ద మార్క్ ఫెడ్ ద్వారా అమ్ముకోవాలన్నారు. శనగలను కనీస మద్దతు ధర క్వింటాకు రూ.5,650 కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విఎఎలు సుదర్శన్, లీలా సత్య, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

చెరుకుపల్లి : రబీ సీజన్‌లో మండల పరిధిలో మొత్తం 14,914 ఎకరాలకు ఈ క్రాప్ నమోదు చేసినట్లు ఎఒ మహేష్ బాబు తెలిపారు. మండల పరిధిలోని గూడవల్లి, కనగాల గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు సాగుచేసిన మినుములు, పెసర పంటలను పరిశీలించారు. అనంతరం రైతు సేవా కేంద్రాలలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ పంట నమోదు వివరాలను గ్రామాలలో ప్రదర్శించినట్లు తెలిపారు. ఆ వివరాలను రైతులు సరిచూసుకోవాలని తెలిపారు. పంట నమోదు వివరాలు చేసుకున్న వారికి మాత్రమే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధరకు అపరాలు కొనుగోలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

'ఆదరణ'ను సద్వినియోగం చేసుకోవాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి - చీరాల

రాష్ట్ర ప్రభుత్వం బీసీలు, కుల వత్తి దారులకు ఆదరణ పథకం కింద అందిస్తున్న పనిముట్లను సద్వినియోగం చేసుకోవాలి ఎంపిడిఒ శివ సుబ్రహ్మణ్యం తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు,సచివాలయ సిబ్బందితో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వత్తి వారికి అందిస్తున్న చిత్రి మిషను, డ్రిల్లింగ్ మిషను, హ్యాండ్ కటింగ్ మిషన్, పెయింటింగ్ స్ప్రే మిషన్ డిజైనింగ్ మిషన్, వాషింగ్ మిషన్లు,సెలూన్ చైర్స్, వంటి రకరకాల పనిముట్లను ఆదరణ పథకం ద్వారా పొందవచ్చు అన్నారు. పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది కుల వత్తి దారులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి రామకష్ణ, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సింగరకొండ దేవస్థానం అభివృద్ధికి కృషి : మంత్రి

పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి- అద్దంకి

సింగరకొండ దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తాననిరాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. సింగరకొండలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి, శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి 70వార్షికోత్సవ తిరునాళ్లను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. స్వామివారికి మంత్రి పట్టు వస్త్రాలు సమర్పించారు. ప్రధాన అర్చకులు హరి శంకర్ అవధాని , పూజారులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో మంత్రికి స్వాగతం పలికారు. అనంతరం మంత్రిని ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్య నిర్వహణ అధికారి మదమంచి తిమ్మనాయుడు, దాత మేదరమెట్ల శంకర్ రెడ్డి పట్టు పంచలు సమర్పించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుల హరిశంకర అవధాని దేవస్థానం అభివద్ధి గురించి పలు అంశాలపై మంత్రి గొట్టిపాటి దష్టికి తీసుకొచ్చారు. ఆలయ ప్రాంగణంలో ప్రధానమైన రహదారి వైపు మురుగు కాలువలు ,రోడ్డు వెడల్పులు, దేవస్థానం నుంచి చక్రాయపాలెం మూలమలుపు వరకూ సిసి రోడ్డు నిర్మాణం చేయాలని కోరారు. మురుగు కాలువల నిర్మాణం, నామ్ రోడ్డు వరకూ సిసి రోడ్డు నిర్మించాలని విన్నవించారు. భక్తుల సౌకర్యార్థం స్నానాల ఘట్టాలు, షెడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. భవిష్యత్తులో సింగరకొండలో తిరునాళ్ల మహోత్సవాలు జరుపుకోవడానికి ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు ద్వారా సేకరించి దేవస్థానానికి అప్పగించాలని కోరారు. అనంతరం గజవాహన సేవను ప్రారంభించి పురవీధులలో ఊరేగింపు చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అన్నదానం నిర్వహించారు.

ఇద్దరు విద్యార్థుల ప్రాణం తీసిన ఈత సరదా

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కాలువలో ఈతకు దిగి ప్రమాదవశాత్తు ఇద్దరు విద్యార్థులు దుర్మరణం చెందారు. ఈ ఘటన నరసరావుపేట మండలం పెట్లూరివారిపాలెం గ్రామ సమీపంలో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. ప్రకాశం జిల్లా రాపర్ల మండలం మాచవరం గ్రామానికి చెందిన తేజ్ కుమార్(19), ప్రకాశం జిల్లా కురిచేడు మండలం వీరయ్యపాలెం గ్రామానికి చెందిన గొర్ల వెంకట గోపి (22) మరో ఇద్దరు యువకులతో కలిసి ఒకే బైకుపై పెట్లూరివారిపాలెం గ్రామ పరిధిలోని చిలకలూరిపేట మేజర్ కాలువలో ఈతకు వెళ్లారు. కాలువలోకి దిగిన కాసేపటికి తేజ్ కుమార్, గొర్ల వెంకట గోపి డ్రాప్ వద్ద గుంటలో చిక్కుకున్నారు. ఊపిరాడక మతి చెందారు. మతుడు తేజ్ కుమార్ ఎఎం.రెడ్డి కళాశాలలో డిప్లొమా తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. వెంకట గోపి నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాలలో సిఎస్‌సి తృతీయ చదువుతున్నాడు. మతులు కోటప్పకొండ రోడ్డులోని మహేశ్వరి పిజి హాస్టల్‌లో ఉంటున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బస్సు డ్రైవర్‌కు గాయాలు

ప్రజాశక్తి - పంగులూరు : లారీని ఆర్‌టిసి బస్సు ఢీకొన్న ఘటనలో డ్రైవర్‌కు గాయలయ్యాయి. ఈ ఘటన మండలంలోని రేణింగవరం గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై బుధవారం చోటు చేసుకుంది. రేణింగవరం ఎస్ఐ వినోద్ బాబు తెలిపిన వివరాల ప్రకారం.. విశాఖపట్నం నుంచి తిరుపతికి వెళుతున్న ఆర్‌టిసి బస్సు బుధవారం తెల్లవారు జామున రేణింగవరం సమీపంలోకి వచ్చింది. అదే సమయంలో బస్సు డ్రైవర్ కె.శేఖర్ నిద్రమత్తులోకి జారుకున్నాడు. ముందుకు వెళ్తున్న సిమెంటు లారీని ఢీకొట్టాడు. అనంతరం బస్సును పొలాలవైపు తిప్పాడు. బస్సు ముందువైపు భాగం దెబ్బతింది. బస్సు డ్రైవర్ శేఖర్ గాయాలయ్యాయి. ఆయన బస్సులోనే ఇరుక్కు పోయాడు. హైవే సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని బస్సులో చిక్కుపోయిన డ్రైవర్ చంద్రశేఖర్‌ను బయటకు తీశాడు. ప్రమాద సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులు ఉన్నారని, అందులో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని ఎస్ఐ వినోద్ బాబు తెలిపారు. క్షతగాత్రుడు శేఖర్‌ను అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ వినోద్‌బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR AT ONGOLE, ARBITRATION/CHIT FUND/CLAIM PETITION /ARC No. 58/ 2021

Between :
M/s. Shriram chits (India) Pvt Ltd.,
Darsi Branch ... Disputant

And

Sriram Satayanaryana
& 2 others ... Opponents

Notice

To,
1st Opponent is **Sriram Satayanaryana** S/o **Velugonda Ramaiah,** Gangadevipalli,Gudipadu, Prakasam Dt .
2nd Opponent is **Paidipogu Lakshaiah,** S/o **Chenchu Ramaiah,** D.No. 6-32 S.C palem Ragamakka Palli, Cheruvu indlacheruvu, Prakasam Dt.

Where as the above named disputant has instituted a claim for recovery of **Rs 43,767/-** (Rupees Forty Three Thousand and Seven hundred Sixty Seven only) against you, you are hereby Summoned / Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on the **25/03/2025** at O/o Deputy Registrar Of Chits, Ongole, **10.30 A.M.** in the forenoon, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

DEPUTY REGISTRAR OF CHITS,
ONGOLE, PRAKASAM DIST.

భానుడి భగభగలు..

- మార్చిలోనే మొదలైన వేసవితాపం
- 36 డిగ్రీలకు చేరిన ఉష్ణోగ్రతలు
- ఎండ దెబ్బకు ప్రజల బెంబేలు
- మధ్యాహ్న సమయంలో నిర్మానుష్యంగా మారుతున్న వీధులు

ప్రజాశక్తి - చీరాల

భానుడి భగభగలకు ప్రజలు బెంబేలెత్తి పోతున్నారు. మార్చిలోనే భానుడు ప్రజలపై తన ప్రతాపం చూపుతున్నాడు. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి బుధవారం ఉదయం 9 గంటల నుంచే భానుడు ఉగ్రరూపాన్ని దాల్చాడు. గరిష్ఠ ఉష్ణోగ్రత 36 డిగ్రీలు నమోదు అయ్యింది. కనిష్ఠ ఉష్ణోగ్రత 23 డిగ్రీలుగా నమోదైంది. మధ్యాహ్నం 12 గంటల సమయంలో ప్రజలు ఇళ్ళ నుంచి బయటకు రాలేని దుస్థితి కనిపించింది. గత వారం రోజులుగా లేని ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుదల కనిపించడం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పుడే ఇలా ఉంటే రాబోయే ఏప్రిల్, మే, జూన్ నెలలు ఎలా ఉంటాయో ఊహిస్తేనే జనం హడలెత్తిపోతున్నారు. ఈ నేపథ్యంలో ఉష్ణోగ్రత ఒక్కసారిగా అధికంగా పెరగడంతో ప్రజలు మధ్యాహ్నానికే ఇళ్లకు పరుగులు తీశారు. నిత్యం రద్దీగా ఉండే కారంచేడు గేటు సెంటర్, పేరాల చిన్న రథం సెంటర్, మసీద్ సెంటర్, మహాత్మాగాంధీ క్లాత్ మార్కెట్ రోడ్డు,రైల్వే స్టేషన్ రోడ్డు, ముంత వారి సెంటర్ ప్రాంతంలోని వీధులు ఎండ తీవ్రతతో నిర్మానుష్యంగా మారాయి.

ఎండలో రిక్షావాలా అవస్థలు

నిర్మానుష్యంగా మారిన ఎంజిసి క్లాత్ మార్కెట్ రోడ్డు

వేసవిలో ఇబ్బందులు పడుతున్న మహిళలు

చిన్నారితో ద్విచక్ర వాహనదారులు

అర్ధనగ్న ప్రదర్శనను జయప్రదం చేయాలి

ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ

ప్రజాశక్తి-భట్టిప్రోలు

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో చేనేత రంగానికి జరిగిన తీవ్ర అన్యాయాన్ని నిరసిస్తూ ఈనెల 17న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో అర్ధనగ్న ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ తెలిపారు. స్థానిక కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజీ మాట్లాడారు. చేనేత కార్మికులకు బడ్జెట్‌లో రూ.2 వేల కోట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు చేనేత కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు. చేనేతలకు 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్తును ఇస్తామని, చేనేత వస్త్రాలపై విధించిన జిఎస్‌టిని తొలగిస్తామని ఇచ్చిన హామీ నేటి వరకూ అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆయన ఆరోపించారు. గత వైసిపి ప్రభుత్వం చేనేతకు రూ. 200 కోట్లు కేటాయిస్తే తాము అధికారంలోకి వస్తే అంతకన్నా మెరుగైన కేటాయింపులు చేస్తామని వాగ్దానం చేసిన కూటమి నేతలు బడ్జెట్‌లో రూ.138 కోట్లు మాత్రమే కేటాయించి చేనేత కార్మికులను మోసం చేశారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌ను సవరించి చేనేతలకు రెండువేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. సహకార సంఘాలకు గత ఏడు సంవత్సరాలుగా పాలక వర్గ ఎన్నికలు నిర్వహించకుండా పర్సన్ ఇన్‌ఛార్జులను నియమిస్తూ ఆరు నెలకు ఒకసారి రెన్యూవల్ చేస్తూ సంఘాలను నిర్వీర్యం చేస్తున్నారని బాలాజీ ఆగ్రహం వ్యక్తం చేశారు. సహకార సంఘాలకు ప్రభుత్వం చెల్లించాల్సిన రూ. 172 కోట్లు వెంటనే చెల్లించాలన్నారు. ఈ నెల 17న అన్ని జిల్లాల్లో నిర్వహించ తలపెట్టిన అర్ధనగ్న ప్రదర్శనల్లో చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో చేనేత కార్మిక సంఘం నాయకులు కొడాలి రామ కోటేశ్వరరావు, కె.వీర మోహన్‌రావు, ఎఐటియుసి నాయకులు బండారు శ్రీనివాసరావు,వి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గొట్టుముక్కల బాలాజీ

ఉప్పరపాలెం రైల్వే గేటు వద్ద అండర్ పాస్ నిర్మించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య

ప్రజాశక్తి- బాపట్ల

బాపట్లలోని ఉప్పరపాలెం రైల్వే గేటు వద్ద అండర్ పాస్‌ను నిర్మించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్. గంగయ్య కోరారు. ఉప్పరపాలెం వెన్నెలకంటి నగర్‌లో ప్రజా చైతన్య యాత్ర బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గంగయ్య మాట్లాడుతూ బాపట్ల పట్టణ జనాభా సుమారు లక్ష 20వేలకు చేరినట్లు తెలిపారు. రైలు పట్టాలకు ఉత్తరం వైపు ఉన్న ఉప్పరపాలెం , రైలు పేట ఏరియా విస్తారంగా పెరిగింది. ఈ ప్రాంతంలో 8 మున్సిపల్ వార్డులు ఉన్నట్లు తెలిపారు. ఆ ప్రాంత ప్రజలు పట్టణంలోని ప్రధాన ప్రాంతానికి రావాలంటే రైల్వే గేట్ తోనే ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. పేదలు, మైనారిటీలు వెనకబడిన తరగతుల వారు ఈ ప్రాంతంలో అధిక సంఖ్యలో ఉన్నట్లు తెలిపారు. కనీస వసతులు కల్పించడంలో పాలకవర్గం పూర్తిగా విఫలమైనట్లు తెలిపారు. ఉప్పరపాలెం రైల్వే గేటు ద్వారా నిత్యం వందలాది వాహనాలు, పెద్ద సంఖ్యలో ప్రజలు రాకపోకలు సాగిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఐదు నిమిషాలకు ఒకసారి అప్ లైన్, డౌన్ లైన్‌పై రైళ్లనడుస్తున్నట్లు తెలిపారు. దీనికి మూడో రైల్వే లైన్ తోడైనట్లు తెలిపారు. దీంతో రైళ్ల రాకపోకల సంఖ్య పెరిగినట్లు తెలిపారు. ఫలితంగా గంటల తరబడి గేటు మూసే ఉంటుందన్నారు. దీంతో గంటల సేపు వాహనాలు నిలిచిపోతున్నట్లు తెలిపారు. ఫలితంగా ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో ఉప్పరపాలెం రైల్వే గేట్ వద్ద అండర్ పాస్ నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొండయ్య, ఎస్.నాగేశ్వరరావు, శరత్, సుభాషిణి, స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

క్రీడాకారులకు దుస్తులు అందజేస్తున్న దాత

క్రీడా దుస్తులు అందజేత

ప్రజాశక్తి-బాపట్ల

యువత క్రీడల్లో రాణించి జిల్లాకు పేరు తీసుకురావాలని ప్రముఖ వ్యాపారవేత్త గోపాళం వెంకటేశ్వర్లు (బుజ్జి) తెలిపారు. 34వ సబ్ జూనియర్స్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు పులివెందుల వెళ్తున్న గుంటూరు ,బాపట్ల జిల్లాలకు చెందిన 28 మంది క్రీడాకారులకు బుధవారం క్రీడా దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ నేటి సమాజంలో యువత క్రీడలకు ఎంతో ప్రాముఖ్యత ఇస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో క్రీడాకారులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సుబ్బరాజు , సాంబు ,కత్తి శ్రీను, పూల నాగేశ్వరరావు, సాయి ,అక్కి శ్రీను,విజయ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు .

కుమారస్వామిని అభినందిస్తున్న అధికారులు

బాపట్ల డివిజనల్ పంచాయతీ అధికారిగా కుమారస్వామి

ప్రజాశక్తి -బాపట్ల

బాపట్ల డివిజనల్ పంచాయతీ అధికారిగా ఎస్. కుమారస్వామి బుధవారం బాధ్యతలు చేపట్టారు. పడమర బాపట్ల గ్రామ సచివాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన డిఎల్ పిఒ కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ బాపట్ల డివిజన్ పరిధిలోని ఆరు మండలాల ప్రజలు, పంచాయతీ సర్పంచులు, ప్రజా ప్రతినిధుల సమస్యల పరిష్కారానికి తూర్పు బాపట్ల సచివాలయంలో ఏర్పాటు చేసిన డిఎల్‌పిఒ కార్యాలయాన్ని సందర్శించాలని తెలిపారు. అనంతరం పిట్లలవానిపాలెం, కర్లపాలెం ఇఒఆర్‌డిఒలు అమర్తలూరి ఎలీషా బాబు, అయినంపూడి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు డిఎల్‌పిఒను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు

ఉద్యోగాలకు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-అద్దంకి

ఒంగోలులోని శ్రీహర్షిణి కాలేజీ మెయిన్ బ్రాంచిలో ఇటీవల క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. అద్దంకి బ్రాంచి చెందిన ఆరుగురు విద్యార్థులు ఇంటర్వ్యూల్లో పాల్గొని చెన్నైకి చెందిన వెబ్ కంపెనీ రూ.2.50 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. సంస్థ సిఇఒ నారాయణ్ మిశ్రా నుంచి ఆఫర్ లెటర్లు అందుకున్నారు ఈ ఆఫర్ లెటర్స్ కళాశాల ప్రిన్సిపల్ బుధవారం అందజేశారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ పోపూరి నరసింహారావు సిబ్బంది అభినందించారు.

మహిళా ఐక్య ఉద్యమాలు ఉధృతం

ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి పిలుపు

జెండాను ఆవిష్కరిస్తున్న ఐద్వా నాయకులు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

మహిళా ఐక్య ఉద్యమాలు ఉధృతం చేయవలసిన అవసరం ఉందని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి పిలుపునిచ్చారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక ఐద్వా జిల్లా కార్యాలయం (యల్.బి.జి.భవన్ వద్ద) సీనియర్ నాయకురాలు వై.అంజనీదేవి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రమాదేవి మాట్లాడుతూ రాష్ట్రాల్లో వివిధ పేర్లతో వున్న మహిళా సంఘాలను 1981 మార్చి పది నుంచి 12 వరకు మద్రాస్‌లో జరిగిన మహాసభలో దేశవ్యాప్తంగా ఒకే సంఘం ఉండాలని తీర్మానించిన నేపథ్యంలో 'అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం' ఏర్పడిందని గుర్తు చేశారు. నాటి నుండి దేశవ్యాప్తంగా స్త్రీ పురుష సమానత్వం కోసం, మహిళా హక్కుల సాధన కోసం, మహిళా సమస్యల మీద నిరంతరం పోరాడుతూ ఉన్నారు. మహిళా చట్టాల అమలు కోసం అనేక ఉద్యమాలు నిర్వహిస్తుందని, దేశ వ్యాప్తంగా పలు పోరాటాల ఫలితంగా కొన్ని హక్కులు, చట్టాలు సాధించుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు యస్.కె.నాగూర్‌బీ, బి.రాజ్యలక్ష్మి, జి.ఆదిలక్ష్మి , కె.రాజేశ్వరి, బి.పెద్దగోవిందమ్మ ఎస్. ఇంద్రజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మూడో రోజూ కిలో రూ.280

నాలుగు కేంద్రాల్లో కనిష్టంగా కిలో రూ.270

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

పొగాకు వేలం ప్రారంభమైన మూడో రోజు కూడా కిలో రూ 280 ధర లభించింది. వేలం ప్రారంభమైన నాలుగు కేంద్రాల్లోనూ ఇదే ధర లభించింది. అయితే కనిష్టంగా కిలో రూ.270 ధర లభించడం విశేషం. కిలోకు కేవలం పది రూపాయలు మాత్రమే వ్యత్యాసం ఉండటంతో రైతుల్లో ధరల పట్ల ఆశాజనకంగా ఉన్నారు. గత ఏడాది కంటే అత్యధిక ధర లభించే అవకాశం ఉంటుందని పొగాకు రైతులు అభిప్రాయపడుతున్నారు. కాగా బుధవారం నాడు ఒంగోలు రీజన్ పరిధిలోని ఒంగోలు-1 వేలం కేంద్రంలో 100, కొండపి 80, పొదిలి 80, కందుకూరు 80 చొప్పున మొత్తం 240 బేళ్ల కొనుగోలు చేసినట్లు రీజినల్ మేనేజర్ ఎం.లక్ష్మణరావు తెలిపారు.

ప్రజాచైతన్య యాత్రలో సిపిఎం నాయకులు

తాగునీటి కోసం జాగారం

- సమస్యలతో సతమతం
- ప్రజాచైతన్య యాత్రలో ప్రజలు ఏకరువు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

తాగునీటి కోసం నిద్రలేని రాత్రులు గడపాల్సి వస్తుందని, సైడ్ కాలువల్లో మురుగు చేరి దోమలు వ్యాప్తి చెందుతున్నాయని, రోడ్లు, విద్యుత్ వంటి సౌకర్యం లేక అగచాట్లు పడుతున్నామని పలువురు కాలనీలవాసులు వెల్లడించారు. ప్రజా చైతన్య యాత్రలో భాగంగా బుధవారం నాడు సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలు నగర పరిధిలోని గాంధీనగర్, శివప్రసాద్ కాలనీ, కొత్త డొంక, జడ్పీ కాలనీ, సుబ్బయ్య కాలనీ, సుందరయ్య నగర్, విఐపి రోడ్, సుజాతనగర్, మంగమూరు రోడ్డు తదితర ప్రాంతాల్లో బందం పర్యటించింది. ఈ సందర్భంగా పలు కాలనీలలో తాగునీటి కోసం రాత్రి 12 వరకు పడిగాపులు కాస్తున్నామన్నారు. కొన్ని సందర్భాల్లో మురుగునీరు వస్తుందని, నీరు వచ్చిన రోజు నిద్రలేక మరునాడు పనులు మానుకోవాల్సి వస్తుందని స్థానికులు వాపోయారు. గాంధీ నగర్ లో 30 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు ఒరిగిపోయి విద్యుత్ తీగలు వేలాడుతున్నాయని, వాటి వల్ల ప్రమాదం పొంచి ఉందని చెప్పారు. వాటి స్థానంలో కొత్త లైన్లు ఏర్పాటు చేయాలని స్థానికులు సూచించారు. 33వ డివిజన్ కొత్త డొంకలో కల్వర్లు నిర్మించాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. కాలనీలలో కాలువలు శుభ్రం చేయని కారణంగా మురుగు పేరుకుపోయి, దోమలు వ్యాప్తి చెందుతున్నాయని, కుక్కల బెడద తీవ్రంగా ఉందన్నారు. హరిహర నగర్‌లో పార్కు ఆక్రమణకు గురవుతుందని, ఆక్రమణదారుల నుండి పార్కును వినియోగంలో తేవాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు. మంగమూరు రోడ్డు, విఐపి రోడ్, సుజాతనగర్‌లో డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉందన్నారు. డ్రైనేజీ వ్యవస్థను అభివద్ధి చేయాలని స్థానికులు కోరారు. మంగమూరు రోడ్డు కూడళ్ళు, మలుపుల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేయటం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని తొలగించాలని స్థానికులు కోరారు. ఈ సందర్భంగా స్థానికులతో నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు తక్షణం స్పందించి సమస్యలకు పరిష్కారం చూపాలని, లేనియెడల స్థానికులను కూడగట్టి ఉద్యమం చేయవలసి ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో నగర కార్యదర్శివర్గ సభ్యులు జి.రమేష్, తంబి శ్రీనివాసులు, నగర నాయకులు హుస్సేన్, టి.మహేష్, బివి.రావు, సిహెచ్.వినోద్, కేవఫ్ బాబు, ఎస్ కె పీరు, సురేష్, దామా శ్రీనివాసులు, సిద్దయ్య, కొండూరి విశ్వసేన్, కస్తూరి, గోవిందమ్మ పాల్గొన్నారు.

సింగిల్ యూజ్

ప్లాస్టిక్ నిషేధంపై ప్రత్యేక దృష్టి

కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించడం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. మార్కెట్లు, దుకాణాల వద్ద ఇందుకు అవసరమైన ప్రత్యామ్నాయాలు కల్పించాలని సూచించారు. బుధవారం అమరావతి సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్రపై ఈ నెలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగే కలెక్టర్ల కాన్ఫరెన్స్, పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ, ప్రభుత్వ సేవలు ప్రజలకు సమర్థంగా అందించడం, పి-4 సర్వే పై ఆయన సమీక్ష నిర్వహించారు. తన క్యాంపు కార్యాలయం నుంచి సంయుక్త కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణతో కలిసి కలెక్టర్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. సమీక్ష అనంతరం కలెక్టర్ సందర్భంగా 15న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని సమర్థవంతంగా నిషేధించాలనే ఇతి వృత్తంలో ప్రత్యేక కార్యక్రమం చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించడంతోపాటు వాటికి ప్రత్యామ్నాయంగా స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసే క్లాత్, జ్యూట్ సంచులను ప్రమోట్ చేయాలని తెలిపారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ బాలశంకరరావు, సిపిఒ డి.వెంకటేశ్వర్లు, జడ్పీ సిఇఒ బి.చిరంజీవి, డిఎం,హెచ్ఒ టి.వెంకటేశ్వర్లు, డిసిహెచ్ ఎస్ సూరిబాబు, డిపిఒ జి.వెంకట నాయుడు, డిఆర్‌డిఎ పిడి నారాయణ, డ్వామా ఏపీడీ వండర్ మాన్, సర్వే శాఖ సహాయ సంచాలకులు గౌస్ బాషా, విద్య పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం..

15న దీక్షలు: ఎస్ఎఫ్ఐ

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు వినోద్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, జీవో నెంబర్ 77 రద్దు, మెడికల్ కాలేజీల పరిరక్షణ తదితర విద్యారంగ సమస్యలపై ఈ నెల 15న విజయవాడలో దీక్షలు చేపట్టనున్నట్లు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ వినోద్ పేర్కొన్నారు. బుధవారం నాడు ఎస్ఎఫ్ఐ కార్యాలయం(ఎల్బీజీ భవనం) ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బీబీ వీరాస్వామి అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో వినోద్ మాట్లాడుతూ గతంలో ఎస్ఎఫ్ఐ ఆందోళన నేపథ్యంలో చర్చలకు పిలిచి నెల రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం మూడు నెలలు గడుస్తున్నా స్పందించలేదని విమర్శించారు. రూ.5 వేల కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లిస్తామని, జీవో 77 రద్దు వంటి హామీలు ఇచ్చి ఇప్పటివరకు స్పందించ పోవడం విచారకరమన్నారు. ఫీజుల కోసం కళాశాల యాజమాన్యాలు విద్యార్థులపై వత్తిడి చేస్తున్నాయని, అప్పు చేసి ఫీజులు కట్టవలసిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజులు చెల్లించలేక అనేక మంది విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా జీవో నెంబర్ 77 రద్దు చేస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ వల్ల పేద విద్యార్థులు మెడిసిన్ చదువులకు దూరం అవుతారని, మెడికల్ విద్యను ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు, వెటర్నరీ విద్యార్థులకు రూ.25 వేల స్టైఫండ్ ప్రకటించి సమ్మెను విరమింప చేయాలని కోరారు, పీజీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ రద్దుచేసి యూనివర్సిటీ పరిధిలో నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల సమస్యలపై ఈ నెల 15న విజయవాడ ధర్నా చౌక్‌లో నిరసన దీక్ష చేపట్టడం జరుగుతుందని చెప్పారు. విద్యార్థులు ఈ దీక్షలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు దేవ, విజయ్, ఆనంద్, సాయి పాల్గొన్నారు.

'చెవిరెడ్డి'కి నోటీసులు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

గత ఎన్నికల్లో నమోదైన ఐదు కేసులకు సంబంధించి చెవిరెడ్డి భాస్కరరెడ్డికి పోలీసులు బుధవారం నోటీసులు అందజేశారు. 41 సిఆర్‌పి నోటీసులను బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఉన్న చెవిరెడ్డికి అందజేశారు. యర్రగొండపాలెంలో 3 కేసులు, పెద్ద దోర్నాలలో ఒకటి, పెద్దారవీడులో ఒక కేసు గత ఎన్నికల్లో చెవిరెడ్డిపై నమోదైంది. ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌పై నమోదైన ఒక కేసు, వై.పాలెం టిడిపి ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబుపై నమోదైన ఒక కేసుకు సంబంధించి కూడా వారికి బుధవారం పోలీసులు 41 సిఆర్‌పి నోటీసులు ఇచ్చారు. ఈసందర్భంగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ఐదు కేసులు కాదు 50 కేసులైనా జడిసేది లేదన్నారు.

'వాణిజ్య రంగ రక్షణ'కు మాగుంట ప్రశ్న

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

దేశంలో వాణిజ్య రంగ రక్షణకు చట్టాల ఏర్పాటుపై ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద సమాధానమిస్తూ దేశంలోని వాణిజ్య రంగాల రక్షణ కోసం చట్టాల అవసరం ఏర్పాటుపై న్యాయ మంత్రిత్వ శాఖ ఆదేశాలతో లా కమిషన్ ఆఫ్ ఇండియా సర్వే చేసిందన్నారు. వాణిజ్య రంగాల ప్రత్యేక రక్షణ విధానం - చట్టాలపై అవగాహన పెంపుదలకు 2023 జూలైలో సదస్సు నిర్వహించారన్నారు. దేశంలో పలు అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలియజేశారు.

భూముల పున:పరిశీలన పూర్తి చేయాలి

కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూముల పున పరిశీలన ప్రక్రియ ఎలాంటి తప్పులు లేకుండా నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసేలా క్షేత్ర స్థాయిలో రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో కలెక్టర్ తమీమ్ అన్సారియా, సంయుక్త కలెక్టర్ ఆర్. గోపాల కృష్ణతో కలిసి జిల్లాలో జరుగుతున్న నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూముల పున పరిశీలన ప్రక్రియ పురోగతిపై మండలాల వారీగా రెవెన్యూ అధికారులతో సమీక్షించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిషేధిత భూముల జాబితాలో నుంచి తొలగించిన భూములు చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ అయ్యాయా లేదా పూర్తిస్థాయిలో ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా పున పరిశీలన జరగాలన్నారు. ఈ ప్రక్రియపై సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారులు, ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ సారించాలన్నారు. సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, సత్యనారాయణ, తహశీల్దార్లు, కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వైసిపి జెండాను ఆవిష్కరిస్తున్న సురేష్

ప్రజాశక్తి-శింగరాయకొండ

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం బుధవారం నాడు శింగరాయకొండ మండల కేంద్రంలో కందుకూరు రోడ్డు సెంటర్ వద్ద కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ నేతృత్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సిఎం డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల అలంకరణ, కేక్ కటింగ్, జెండా ఆవిష్కరణ, అన్నదాన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర ఇంటలెక్చువల్ ఫోరం ప్రధాన కార్యదర్శి డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, జిల్లా మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్.కే.సుల్తాన్, ఎస్.కె.కరీమ్, చుక్కా కిరణ్‌కుమార్, అబ్దుల్లా, యానమల మాధవి, రాపూరి ప్రభావతి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

కనిగిరిలో 'రియల్' దందా

- అనుమతులు లేకుండా వెంచర్లు
- అసైన్‌మెంట్, వాగు పోరంబోకు భూములనూ వదలని అక్రమార్కులు
- చోద్యం చూస్తున్న అధికారులు
- ప్లాట్లు కొని నష్టపోతున్న ప్రజలు

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి మున్సిపాలిటీ, మండల పరిధిలో రియల్ వ్యాపారుల దందా కొనసాగుతోంది. దీంతో పట్టణం, గ్రామాలు అనే తేడా లేకుండా రియల్ వెంచర్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. అక్రమంగా వెంచర్లు వేసే వారిపై చర్యలు లేకపోవడంతో ఇష్టారాజ్యంగా రియల్ వ్యాపారులు వ్యవహరిస్తున్నారు. అనుమతులు లేని

శంకవరంలో వేసిన అనధికారిక వెంచర్

వెంచర్లలో ప్లాట్లు కొని సాధారణ ప్రజలు బలవుతున్నారు.

అనుమతులు మాకు అవసరం లేదు...

కనిగిరి మున్సిపాలిటీతో పాటు మండలం పరిధిలోని గ్రామాలలోనూ రియల్ వెంచర్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. వ్యవసాయ భూమిని వ్యవసాయతర భూమిగా రెవెన్యూ శాఖ నుంచి కన్వర్షన్ పొందకుండా, మున్సిపల్ మరియు ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వారి నుంచి ప్లాన్ అప్రూవల్ లేకుండా వెంచర్లు వేస్తున్నారు. మీ అనుమతులు మాకు అక్కర్లేదు మీరు కళ్ళు మూసుకోండి చాలు మేం వెంచర్లు వేసుకుంటాం అనే తీరులో రియల్ వ్యాపారులు తమ దందాను కొనసాగిస్తున్నారు. ఫలితంగా రియల్ వెంచర్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. కనిగిరి- కందుకూరు, కనిగిరి-పామూరు, కనిగిరి-పొదిలి, కనిగిరి-కంభం, కనిగిరి-సిఎస్పురం, కనిగిరి-గార్లపేట ఇలా అన్ని రోడ్డు మార్గాలలో రియల్ వెంచర్లను రియల్ వ్యాపారులు వేస్తూ ప్రజలకు అంటగడుతూ రియల్ వ్యాపారులు కోట్లు గడిస్తున్నారు.

చుక్కల భూములైనా.. ప్రభుత్వ భూములైనా పర్వాలేదు

రియల్ వెంచర్ల ఏర్పాటులో చుక్కల భూములు, ప్రభుత్వ భూములు, అసైన్మెంట్ భూములు, వాగు పోరంబోకు భూములు ఇలా ఏ భూమైనా సరే వారు కలిపేసుకుని వెంచర్లు వేస్తున్నారు. మసిబుసి మారేడు కాయ చేసి ప్లాట్లను ప్రజలకు అంటగడుతున్నారు.

మామూళ్ల మత్తులో అధికార యంత్రాంగం

కళ్ల ముందు రియల్ వెంచర్లు అక్రమంగా వెలుస్తున్నా తమకేం కనిపించదు.. తమకేం తెలియదు అన్న చందంగా అధికారుల తీరు ఉందంటే మామూళ్ల మత్తు ఏ విధంగా ఉందో ఇట్టే తెలిసిపోతుంది. రెవెన్యూ, మున్సిపల్, పంచా

మంగళిమాన్యంలో అనధికారికంగా వేసిన వెంచరు

యతీరాజ్, ఇరిగేషన్ శాఖల అధికారులు ఒకరిపై ఒకరు వంతులు పెట్టుకుంటూ తప్పించుకుంటున్నారు. దీంతో రియల్ వ్యాపారుల అక్రమాలకు అడ్డు లేకుండా పోతోంది.

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని మంగళి మాన్యంలో 488 సర్వే నెంబర్‌లో ఎటువంటి అనుమతులు లేకుండా రియల్ వెంచరు వేశారు. ఇలాంటి వెంచర్లు అధికంగానే ఉన్నాయి. ఫిర్యాదులు చేస్తేనే అధికార యంత్రాంగం కదులుతుంది తప్ప స్వయంగా ఆక్రమణలు జరగకుండా చర్యలు చేపట్టడంలో వైఫల్యం చెందుతోంది. ఫిర్యాదుదారుల పోరు తట్టుకోలేక నామమాత్రంగా తనిఖీలు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారు. దీంతో రియల్ వ్యాపారులు అక్రమాలకు అడ్డుకునేవారు లేకుండా పోయారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల ఉన్నత అధికారులు అక్రమ రియల్ వెంచర్లపై చర్యలు చేపట్టాలని ప్రజలు మోసపోకుండా చూడాలని ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

విఐపిల భద్రతపై అప్రమత్తంగా ఉండాలి

పిఎస్‌ఒలకు సూచించిన జిల్లా ఎస్‌పి

పోలీసు కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఎస్పీ ఏఆర్ దామోదర్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రముఖుల భద్రత విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్‌పి ఏఆర్ దామోదర్ సూచించారు. పోలీస్ శాఖలలో విధులు నిర్వహిస్తున్న పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్లకు బుధవారం డిపిఒ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో జిల్లా ఎస్‌పి పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, అత్యంత ప్రముఖుల వ్యక్తిగత భద్రత నిర్వహించే పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్స్ (పిఎస్‌ఒ) నిరంతరం అప్రమత్తంగా ప్రముఖులకు ఎలాంటి ప్రమాదం లేకుండా భద్రత అందించాలన్నారు. ప్రముఖ వ్యక్తులకు అహర్నిశలు వెన్నంటే ఉంటూ రక్షణ కల్పించవలసిన బాధ్యత పిఎస్‌ఒలదేన్నారు. స్థానిక పోలీసులతో సత్సంబంధాలను కొనసాగిస్తూ ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించుకోవాలన్నారు. క్రమం తప్పకుండా శిక్షణ పొందాలని, శిక్షణ ద్వారా ఆయుధాలను ఉపయోగించడంలో నైపుణ్యం, ఆత్మరక్షణ మెరుగుపడుతుందన్నారు. శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలన్నారు. మంచి ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్‌పి అశోక్ బాబు, ఎఆర్ డిఎస్‌పి శ్రీనివాసరావు, ఆర్ఐ రమణ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

సిబ్బంది కుటుంబాలకు అండగా ఉంటాం

మరణించిన డిపిఒ సిబ్బంది కుటుంబాలకు పోలీస్ శాఖ అండగా నిలుస్తుందని జిల్లా ఎస్‌పి ఏఆర్ దామోదర్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తూ 2024 ఆగస్టు 17న అనారోగ్యంతో మరణించిన ఓ.సత్యం భార్య రజని ప్రియకి బ్యాంకు ఆఫ్ బరోడా పోలీస్ శాలరీ ప్యాకేజీ పథకంలో రూ.5 లక్షల చెక్కును బుధవారం ఎస్‌పి అందజేశారు. కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ జూనియర్ అసిస్టెంట్ సత్యం అనారోగ్యంతో మరణించడం బాధాకరమని, వారికి ప్రభుత్వం నుండి అందవలసిన ఇతర బెనిఫిట్స్ లను త్వరితగతిన వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనను కలవవచ్చని, పోలీసు శాఖ వారికి అండగా నిలుస్తుందని ఎస్‌పి వారికి భరోసా కల్పించారు. కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్‌పి అశోక్ బాబు, డిపిఒ పి సెక్షన్ సూపరింటెండెంట్ యాస్మిన్ భాను, బ్యాంకు ఆఫ్ బరోడా రీజనల్ మేనేజర్ కిరణ్ రెడ్డి, డి.అశోక్ కుమార్, మార్కాపురం బ్రాంచ్ మేనేజర్ పి.వెంటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

యువత పోరు కాదు.. వైసీపీ ఉనికి పోరు

డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

మాట్లాడుతున్న లక్ష్మి

ప్రజాశక్తి-దర్శి

వైసిపి పార్టీ మనుగడ కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై యువత పోరు పేరుతో పార్టీ ఉనికి కోసం ధర్నాలు చేస్తోందని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు విద్యార్థులకు చెల్లించాల్సిన రూ.4,271 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించకుండా విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసి ఇప్పుడు బకాయిలపై తానే ఆందోళనలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైసిపి నాయకులు ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆందోళనకు పిలుపునివ్వడం చూస్తుంటే దొంగేదొంగ అని అరిచినట్టుందన్నారు. గుడ్డు 200 కోట్లు, చిక్కీ 60 కోట్లు కూడా చెల్లించకుండా మోసం చేసింది వైసిపినే అన్నారు. ఇటీవలే మంత్రి నారా లోకేష్ రూ.788 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేశారని, విద్యార్థులకు కూడా తిరిగి ఫీ రీయింబర్స్‌మెంట్ ప్రారంభించేలా నారా లోకేష్ ఆలోచన చేయటం శుభదాయకం అన్నారు. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తాం, ఏటా డీఎస్సీ ఇస్తాం అని చెప్పి 5 ఏళ్ల ఒక్క ఉద్యోగం ఇవ్వకుండా దగా చేసిందన్నారు. వైసిపి నాయకుల మాటలు విద్యార్థులు, యువకులు వినే పరిస్థితి లేదన్నారు.

నైపుణ్యాల అభివృద్ధిపై ప్రత్యేక శిక్షణ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రభుత్వ ఉద్యోగుల సంస్థాగత నిర్మాణం, నైపుణ్యాల అభివృద్ధిపై ప్రత్యేక శిక్షణలు ఇస్తున్నామని రాష్ట్ర ప్రణాళికాశాఖ ఎపిఎస్ డిపిఎస్ అధికారి శ్రీమంత సాయి తెలిపారు. ఐజిఓటి కర్మయోగి డిజిటల్ శిక్షణా తరగతులు జిల్లా ప్రణాళిక శాఖ ద్వారా స్థానిక కలెక్టరేట్ ఆవరణలో బుధవారం జరిగాయి. ఐజిఓటి కర్మయోగి వెబ్ పోర్టల్ నుంచి ఆన్‌లైన్ ద్వారా డిజిటల్ శిక్షణా తరగతులు ప్రభుత్వం ఇస్తుందని శ్రీమంత సాయి చెప్పారు. ప్రథమంగా అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, డివిజన్, మండల స్థాయి అధికారులకు శిక్షణ ఇస్తున్నామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటికి అనుగుణంగా ఉద్యోగులు పనిచేయాల్సి ఉందన్నారు. ఈనెల 20వ తేదీలోగా వెబ్ పోర్టల్ నుంచి ఆన్ లైన్ ద్వారా డిజిటల్ శిక్షణ పొందాలన్నారు. శిక్షణ కేవలం 18 నిమిషాలు మాత్రమే ఉంటుందని చెప్పారు. శిక్షణ తదుపరి ఆన్‌లైన్‌లో వచ్చే ప్రశ్నావళికి సరైన సమాధానాలు ఇవ్వాల్సి ఉందన్నారు. ప్రభుత్వ శాఖల్లో కార్యాలయాల్లో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగికి శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని జిల్లా ప్రణాళిక అధికారి కె శ్రీనివాసరావు తెలిపారు. సందేహాలకు ఎస్.హరినాథ్ 96521 71785, వి.సజన 90634 94729 నెంబర్లలో సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని ఉద్యోగులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రణాళికా శాఖ ఏపిఎస్ డిపిఎస్ అధికారి జ్ఞానం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వైద్యం కోసం సాయం చేయరూ..!

హాస్పిటల్ బిల్లు కట్టలేక దిక్కుతోచని స్థితిలో కుటుంబం

ప్రజాశక్తి-పామూరు

పామూరు మండలంలోని మోపాడు గ్రామానికి చెందిన ముప్పారపు షైనీ తండ్రి చిన్న వయసులోనే చనిపోయాడు. తల్లి కరువు పనులు చేసుకుంటూ జీవన కొనసాగిస్తోంది. రోజువారీ కూలీతో వచ్చిన ఆదాయంతో షైనీని చదివిస్తోంది. ఈనెల 9న ఒంగోలులో పరీక్ష రాసేందుకు నెల్లూరు నుంచి ట్రైన్‌లో వెళ్తున్న సమయంలో కాలుజారి రైలుకింద పడి గాయపడింది. ఎడమకాలు తీసేయాల్సిన పరిస్థితి. హాస్పిటల్ బిల్లులు కట్టలేని పరిస్థితిలో కూతురి కోసం ఆ తల్లి హృదయం తల్లడిల్లుతోంది. రక్తం ఆసుపత్రి ఖర్చుల కోసం దాతలు సహాయం చేయాల్సిందిగా షైనీ తల్లి కోరుతున్నారు. దాతలు ముందుకు వచ్చి ఆర్థికంగా ఆదుకోవాలని వేడుకుంటున్నారు. సహాయం చేయదలిచిన వారు 9441173296, 9347174294 నెంబర్లకు ఫోన్‌పే చేయాలని కోరుతున్నారు.

మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ డాక్టర్ వెంకటేశ్వర్లు

ప్రాథమిక దశలోనే వ్యాధులను గుర్తించాలి

డిఎంహెచ్‌వో డాక్టర్ వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రాథమిక ఆరోగ్య పరిధిలో వైద్యాధికారులు వ్యాధులను గుర్తించి సకాలంలో చికిత్సలు అందిస్తే ప్రజలకు మేలు చేసినవారవుతారని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు సూచించారు. రంగారాయుడు చెరువు వద్ద ఉన్న పశు సంవర్ధక శాఖ సమావేశ మందిరంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కన్ను, చెవి, ముక్కు, నాలుక అత్యవసర చికిత్సపై వైద్యాధికారులు, స్టాఫ్ నర్సులకు శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఒ మాట్లాడుతూ శిక్షణ సమయంలో నిపుణులైన శిక్షకులు అందించే సూచనలను సలహాలను విధిగా పాటించి వారి పరిధిలోని సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని సూచించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సాధారణ ప్రసవాలు జరపాలని, ప్రసవ వివరాలను డాక్టర్ ఎన్‌టిఆర్ వైద్యసేవ పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. డిపిఎంఒ డాక్టర్ టి.వాణిశ్రీ మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమం మూడు బ్యాచ్‌లకు నిర్వహిస్తున్నామని అందరూ హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో డిఐఒ డాక్టర్ సువర్ణ రాజు, డాక్టర్ హకీమ్, వైద్యాధికారులు, స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు .

అసంపూర్తి ఇళ్ల నిర్మాణాలకు ఆర్థిక సాయం

జిల్లా కలెక్టర్ వెంకట మురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

మాట్లాడుతున్నకలెక్టర్ వెంకట మురళి

జిల్లాలో 2019 -2024లో అసంపూర్తిగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీల ఇళ్ల నిర్మాణానికి అదనంగా ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 16,085 ఇళ్ల వివిధ దశల్లో అసంపూర్తిగా ఉన్నాయన్నారు. డిసెంబర్ 30 లోపు పూర్తి చేసుకున్న గృహాలకు కూడా అదనపు ఆర్థిక సహాయం అందిస్తామని ఆయన తెలిపారు. అసంపూర్తిగా ఉన్న గృహాలను పూర్తి చేసుకోవడానికి స్వయం సహాయక సంఘాలకు రూ.50 వేల నుంచి లక్ష వరకు బ్యాంక్ రుణ సౌకర్యం కల్పించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. 2047 విజన్ సాకారంలో భాగంగా 2029 నాటికి అందరికీ ఇల్లు ఏర్పరచాలన్న దృఢ నిశ్చయంతో అసంపూర్తి ఇళ్ల నిర్మాణాల పూర్తికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ఇందులో భాగంగా గృహ నిర్మాణం పూర్తి విలువ రూ 1.80 లక్షలకు అదనంగా ఎస్సీ, బీసీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అదనంగా అందిస్తుందన్నారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై.వెంకటేశ్వరరావు, గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్లు పాల్గొన్నారు.

విద్యార్థులను మోసం చేసిన ప్రభుత్వం

మాజీ మంత్రి మేరుగ నాగార్జున

ప్రజాశక్తి-బాపట్ల

విద్యార్థుల చదువుకు వారి తల్లిదండ్రు కూటమి ప్రభుత్వం కష్టాలు తెచ్చినట్లు మాజీమంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షుడు మెరుగు నాగార్జున తెలిపారు. యువత పోరు బాట కార్యక్రమంలో వైసిపి శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. వైసిపి కార్యాలయం వద్ద నుంచి జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన వైసిపి నాయకులు, కార్యకర్తలతో బాపట్ల కిక్కిరిసిపోయింది. వైసిపి నాయకులు కలెక్టరేట్‌లోకి వెళ్ల కుండా పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ వసతి దీవెన, విద్యాదీవెన నిలిపేసి డిగ్రీ, ఇంజినీరింగ్, డాక్టర్ చదువుల కలలను చంద్రబాబు ప్రభుత్వం నీరుగార్చిందన్నారు. 2024 జనవరి నుంచి 2025 మార్చి రూ.3,500 కోట్లు బకాయిలు ఉన్నట్లు తెలిపారు. వసతి దీవెన కింద మరో రూ. 1100 కోట్లు ఇవ్వాల్సి ఉందన్నారు. బాపట్ల మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి మాట్లాడుతూ నిరుపేదలకు ఆరోగ్యం అందించే మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి రేపల్లె, వేమూరు,చీరాల, పర్చూరు, అద్దంకి నియోజక వర్గాల ఇన్‌ఛార్జులు, బాపట్ల ఎంపిపి చినిపోతుల హరిబాబు, జిల్లా యువజన నాయకుడు కొక్కిలిగడ్డ చెంచయ్య, వైసిపి అధ్యక్షుడు యర్రయ్య, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న వైసిపి నాయకులు

భట్టిప్రోలు : ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలని కోరుతూ వైసిపి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రమైన బాపట్లలో ఫీజు పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి అందజేశారు. వైసిపి వేమూరు నియోజక వర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు ఆధ్వర్యంలో భట్టిప్రోలు నుంచి బాపట్లకు వైసిపి నాయకులు, కార్యకర్తలు బైకులపై ర్యాలీగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భట్టిప్రోలులో బైకు ర్యాలీ నిర్వహిస్తునన వైసిపి శ్రేణులు

చెరుకుపల్లి : మోసపూరిత హామీలతో అధికారాన్ని చేపట్టిన కూటమి ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే బుద్ధి చెప్తారని వైసిపి రేపల్లె నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గణేష్ అన్నారు. బాపట్ల కలెక్టరేట్ వద్ద బుధవారం నిర్వహించిన యువత పోరు కార్యక్రమానికి గుల్లపల్లిలోని డాక్టర్ గణేష్ క్యాంపు కార్యాలయం వద్ద నుంచి వైసిపి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా డాక్టర్ గణేష్ మాట్లాడుతూ నెరవేర్చలేని హామీలతో ప్రజలను మోసం చేసి విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న ప్రభుత్వానికి ప్రజలలో అప్పుడే వ్యతిరేకత ప్రారంభమైందన్నారు. వైసిపి హయాంలో ఎంతో కష్టపడి సాధించిన ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుకు మోసపూరిత చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఈ చర్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన పథకాలు అందక పేద,బడుగు,బలహీన వర్గాల విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవు తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రత్న ప్రసాద్, వైసిపి నాయకులు చిమటా బాలాజీ, దుండి వెంకటరామిరెడ్డి, కాటూరి శివ నాగబాబు, చిత్రాల ఓబేదు, నాగరాణి, నాగలక్ష్మి, నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు అక్రమ్, వంగర భాను పసాద్, కాశీ ప్రభాకర్ రావు పాల్గొన్నారు.

చెరుకుపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న వైసిపి నాయకులు

వీధి కుక్కల నివారణకు చర్యలు

ప్రజాశక్తి-బాపట్ల

వీధి కుక్కల సంతానోత్పత్తి నిరోధించేందుకు అవసరమైన ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు మున్సిపల్ కమిషనర్ రఘునాధ రెడ్డి తెలిపారు. భవిష్య త్తులో కుక్కలు బెడద నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలకు పై బుధవారం కమిషనర్ చాంబర్ సమావేశం నిర్వహించారు. స్నే యానిమల్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా టీములు ఏర్పాటు చేసి పట్టణంలో కుక్కలకు సంతాన నిరోధక ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందుకోసం పట్టణంలోని మూడో వార్డు హిందూ శ్మశాన వాటిక వద్ద వీధి కుక్కల సంతానోత్పత్తి నిరోధక చికిత్సాలయాన్ని నూతనంగా నిర్మించినట్లు తెలిపారు. రెండు మూడు రోజుల్లో ఈ చికిత్సాలయాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఇఇ కస్తూరెడ్డి , శానిటరీ ఇన్‌స్పెక్టర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్. కరుణ, యానిమల్ వెల్ఫేర్ సొసైటీ వైద్యులు పాల్గొన్నారు.

పి4 సర్వే పరిశీలన

ప్రజాశక్తి- అమృతలూరు

మండల పరిధిలోని గ్రామాల్లో చేపట్టిన పి4 సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపిడిఒ శేషమాంబ సూచించారు. మండల పరిధిలోని మోపర్రు, తురిమెళ్ళ గ్రామాల్లో నిర్వహిస్తున్న సర్వేను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ సర్వే సిబ్బంది ఇంటింటికి తిరిగి నిర్దేశించిన అంశాలను నమోదు చేసుకోవాలన్నారు. సర్వే సిబ్బందికి ప్రజలు కూడా సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డేటా ఎంట్రీ ఆపరేటర్, కార్యదర్శులు, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - రేపల్లె

రేపల్లె పట్టణంలోని ఎబిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సదర్భంగా బ్యాన్ ఆన్ సింగల్ యూజ్ ప్లాస్టిక్ అనే అంశంపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టిసి.రవి చంద్ర కుమార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ ను కాలేజీ లోను మరియు తమ తమ ఇళ్లలోనూ వినియోగించరాదని తెలిపారు. పరిశుభ్రమైన ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు ప్రతి ఒక్కరూ కషి చేయాలని సూచించారు పర్యావరణ పరిరపక్షణలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న విధి విధానాలను ప్రతి ఒక్క రూ తప్పక పాటించాలన్నారు. ప్రజల ప్రాణాలకు, పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్‌ను నిషేధించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ప్లాస్టిక్ వినియోగం కలిగే అనర్థాల గురించి వివరించారు. ప్లాస్టిక్ కవర్లకు బదులుగా గుడ్డ సంచులను వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి- చెరుకుపల్లి

వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అనతి కాలంలోనే ప్రజా హదయాల్లో స్థానం సంపాదించుకున్నట్లు వైసిపి రేపల్లె నియోజకవర్గం ఇన్‌ఛార్జి డాక్టర్ గణేష్ తెలిపారు. వైసిపి 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుల్లపల్లిలోని డాక్టర్ గణేష్ క్యాంప్ కార్యాలయం వద్ద మండల పరిషత్ అధ్యక్షులడు, వైసిపి సీనియర్ నాయకుడు మత్తి దివాకర రత్న ప్రసాద్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ గణేష్ మాట్లాడుతేఉ ప్రజా హదయాల్లో చిరస్థాయిగా నిలిచే మేలైన కార్యక్రమాలు చేపట్టిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజు త్వరలోనే వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దుండి వెంకటరామిరెడ్డి, ఉల్లంగుంట శ్రీరామ మూర్తి, చిమటా బాలాజీ, చిత్రాల ఓబేదు, సుధారాణి, వంగర భాను ప్రసాద్, కాటూరి శివ నాగబాబు, యేమినేని సుబ్బారావు , కాశీ ప్రభాకర్ రావు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దళితుల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదు

ప్రజాశక్తి- చీరాల : కూటమి ప్రభుత్వానికి దళితుల పట్ల చిత్తశుద్ధి లేదని, ఎస్‌సి,ఎస్‌టిలను నిర్లక్ష్యం చేస్తుందని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక దళిత మహాసభ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళా దినోత్సవం రోజు లక్ష మంది మహిళలకు కుట్టు శిక్షణను ప్రారంభించిన కూటమి ప్రభుత్వం, ఎస్‌సి,ఎస్‌టి మహిళలకు అవకాశం కల్పించకపోవడం కుల వివక్షేనని మండిపడ్డారు. అన్ని కులాల ప్రజలు ఓట్లతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, అధికారం చేపట్టాక ఎస్‌సి,ఎస్‌టిలను నిర్లక్ష్యం చేస్తుందన్నారు. మోసం చేయడం చంద్రబాబుకు మోసపోవడం దళితులకు కొత్తేమీ కాదన్నారు. ఈ కార్యక్రమంలో దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మాచవరపు జూలియన్, నాల మహానాడు అధ్యక్షుడు దారా అంజయ్య, దళిత నాయకుడు కాకుమాను రవి పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలకు అదనపు ప్రోత్సాహం

ప్రజాశక్తి-వేటపాలెం : మండలంలో అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం అదనపు ప్రోత్సాహం అందిస్తున్నట్లు హౌసింగ్ ఎఇ బి.శ్రీనివాసరావు తెలిపారు. మండలంలో మొత్తం 230 మంది గృహ నిర్మాణ లబ్ధిదారులు ఉన్నట్లు తెలిపారు. వీరికి గతంలో 1,80,000 కేటాయించినట్లు తెలిపారు. అయితే వారి గహ నిర్మాణాలు వివిధ దశలలో అసంపూర్తిగా నిలిచిపోయినట్లు తెలిపారు. దీంతో వారికి అదనపు ఆర్థిక సహాయం అందజేయడనికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. 57 మంది ఎస్‌సిలు, 150 మంది బీసీలకు ఒక్కొక్కరికీ రూ. 50 వేలు, 35 మంది ఎస్‌టిలకు ఒక్కొక్కరికీ రూ. 75 వేల చొప్పున అదనపు సాయం అందించనున్నట్లు తెలిపారు.

రూ.1,00,116 విరాళం అందజేత

ప్రజాశక్తి- అద్దంకి

శింగరకొండలోని ప్రసన్నాంజనేయ స్వామి వారి ముఖమండపం పున్ణ నిర్మాణానికి అద్దంకి చెందిన వడ్డేళ్ళ మోహన్ రావు(ఎఎస్‌ఎన్) జ్ఞాపకార్థం ఆయన కుమార్తె సుస్మిత, అల్లుడు యశ్వంత్ (ఎన్‌ఆర్‌ఐ) ఆధ్వర్యంలో రూ.1,00,116 విరాళాన్ని అందజేశారు. ఆలయ సహాయ కమీషనర్, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎం. తిమ్మనాయుడుకు విరాళాన్ని పరిటాల ఆదినారాయణ అందజేశారు.ఈ కార్యక్రమంలో మణికేశ్వరం శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానం, గుంటి గంగ అమ్మ వారి దేవస్థానం ఇఒ జి.వాసు పాల్గొన్నారు.

మండలాభివృద్ధికి కృషి : ఎంపిపి

ప్రజాశక్తి- చెరుకుపల్లి

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి చెరుకుపల్లి మండలాన్ని ప్రగతి ప్రథంలో నిలపాలని ఎంపిపి మత్తీ దివాకర్ రత్న ప్రసాద్ కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వ సభ్య సమావేశం ఎంపిడిఒ సుభాని అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ పథకాల అమలు, నూతనంగా ప్రవేశపెట్టబడుతున్న పథకాలు అర్హులందరికీ అదే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మండలంలో చేపడుతున్న అభివద్ధి కార్యక్రమాలు, వివిధ ప్రభుత్వ శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. 2025-2026 ఆర్థిక సంవత్సరానికి మండల అభివద్ధి ప్రణాళిక పై చర్చించి పలు సూచనలతో ఆమోదించారు. ఎంపిడిఒ షేక్ మహబూబ్ సుభాని మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు, రుణాలు, మహిళలకు కుట్టు శిక్షణ, ఆదరణ పథకం తదితర పథకాల గురించి అధికారులకు ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో తహశీల్దారు పద్మావతి, వివిధ శాఖల అధికారులు, గ్రామ సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీపీ రత్న ప్రసాద్

జనసేనలోనే కొనసాగుతున్నా : స్వాములు

ప్రజాశక్తి - చీరాల

ఎన్నికల సమయంలో అనివార్య కారణాలతో తాను జనసేన పార్టీ చీరాల నియోజకవర్గ ఇన్‌ఛార్జి పదవికి రాజీనామా చేసినట్లు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆమంచి స్వాములు తెలిపారు. అయినప్పటీ ఎమ్మెల్యే కొండయ్యకు మద్దతుగా తాను పనిచేసినట్లు తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను రాజీనామా చేసినప్పటికీ అధిష్టానం ఆమోదించలేదని తెలిపారు. అదే బాధ్యతతో జనసేనలోనే తాను కొనసాగుతున్నట్లు తెలిపారు. ఇటీవల వేటపాలెంలో జనసేన పార్టీ కార్యాలయానికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఈనెల 14న పిఠాపురంలో నిర్వహిస్తున్న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు అనంతరం పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గూడూరు శివరాం ప్రసాద్, సీనియర్ నాయకులు మామిడాల శ్రీనివాస్ రావు, ఉగ్గిరాల మార్కెండయులు, పి.శ్రీనివాస్, హనుమకొండ కిషోర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆమంచి స్వాములు

బర్లీ రైతులకు

గిట్టుబాటు ధర కల్పించాలి..

- స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలుచేయాలి
- తహశీల్దార్ కార్యాలయం వద్ద రైతుల ధర్నా

ధర్నా అనంతరం అర్జీ ఇస్తున్న నాయకులు

ప్రజాశక్తి-పర్చూరు

జిల్లాలో బర్లీ పొగాకు పంట సాగు చేసిన రైతాంగానికి ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని, వారిని ఆదుకోవాలని నల్లమడ రైతుసంఘం నాయకులు కొల్లా రాజమోహన్ రావు, బర్లీ సాగు చేసిన రైతులు డిమాండ్ చేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణ వద్ద రైతులు బుధవారం ధర్నా నిర్వహించారు. బర్లీ పొగాకుకు గిట్టుబాటు ధర కల్పించాలని, ప్రభుత్వం ప్రైవేటు రంగ సంస్థల ద్వారా కొనుగోలు చేయించాలని రైతులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నల్లమడ రైతుసంఘం అధ్యక్షులు కొల్లా రాజమోహన్‌రావు మాట్లాడుతూ గత సంవత్సరం బర్లీ పొగాకు సాగు చేసిన రైతాంగానికి మంచి గిట్టుబాటు ధర లభించడంతో ఈ సంవత్సరం కూడా ఎక్కువ విస్తీర్ణంలో రైతులు బర్లీ పంటను సాగు చేశారని చెప్పారు. ఈ సంవత్సరం గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు పెట్టిన పెట్టుబడి ఖర్చులు కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.30 వేల నుంచి రూ.40 వేలు కౌలుకు తీసుకొని రైతులు పంట సాగు చేశారని గిట్టుబాటు ధర లేకపోవడంతో అప్పుల ఊబిలోకి కొరుకుపోతారని తెలిపారు. ప్రభుత్వం బర్లీ, ఇతర పంటపై స్వామినాథన్ కమిటీ సిఫార్సును అమలు పరచాలని డిమాండ్ చేశారు. బదిలీ పొగాకు చురుగ్గా కొనడం లేదని తెలిపారు. గత సంవత్సరం మొదటి విరుపు అడుగు ఆకు కొట్టిన తర్వాత అమ్మితే క్వింటా రూ.8 వేల నుంచి రూ.9 వేలు కొన్నారని తెలిపారు. ఇదే పొగాకును ఈ సంవత్సరం రూ.నాలుగు వేల నుంచి ఐదు వేలకు మాత్రమే కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రెండో వలుపు, మూడో వలుకు పొగాకును గత సంవత్సరం రూ.15 వేల నుంచి రూ.18 వేలకు కొన్నారని ఈ సంవత్సరం రూ.పది వేలకైనా కొంటారా.? అనే సందిగ్ధంలో రైతులు ఉన్నారని చెప్పారు. పొగాకు ధరలు ఇంకా తగ్గిపోతాయి అంటున్నారని రైతులు భయపడుతున్నట్టు చెప్పారు. వర్జీనియా పొగాకు ధరలను, విస్తీర్ణాన్ని పొగాకు బోర్డు నియంత్రిస్తోందని, అదేవిధంగా పొగాకు బోర్డు జోక్యం చేసుకొని బర్లీ పొగాకు ధరలు పడిపోకుండా పొగాకు బోర్డు చూడాలని చెప్పారు. ప్రభుత్వం స్పందించి కంపెనీలతో సరైన ధరకు కొనిపించాలని, రైతులకు సరైన ధర వచ్చేటట్టు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ బ్రహ్మయ్యకు అర్జీ అందజేశారు. తహశీల్దార్ మాట్లాడుతూ రైతుల గిట్టుబాటు సమస్యను కలెక్టరుకు నివేదిస్తామని చెప్పారు. కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు చుండూరు రంగారావు, రిటైర్డ్ ప్రొఫెసర్ విజయకుమార్, కోట హరిప్రసాద్, ధనుంజయ, బివి రమణయ్య, కావూరి సాంబశివరావు, వీరారెడ్డి, రామకృష్ణ, వెంకటేశ్వరరావు, పాలేరు వీరయ్య రంగయ్య, బర్లీ పొగాకు రైతులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తు కోసమే పోరాటం

- ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి
- వైసిపి ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద 'యువత పోరు'
- కలెక్టరేట్‌లోకి చొచ్చుకెళ్లిన కార్యకర్తలు
- కలెక్టర్‌కు నేతల వినతి

'యువత పోరు'లో వైసిపి నాయకులు

కలెక్టర్‌కు అర్జీ ఇస్తున్న బూచేపల్లి, చెవిరెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

విద్యార్థుల భవిష్యత్తు కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాడుతోందని ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు స్పష్టం చేశారు. విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు, విద్యాదీవెన బకాయిలు విడుదల చేయాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం 'యువత పోరు' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వైసిపి శ్రేణులు, విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా నెల్లూరు బస్టాండ్‌లోని డిఆర్ఆర్‌ఎం మున్సిపల్ హైస్కూల్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి కార్యకర్తలు కలెక్టర్ కార్యాలయంలోకి చొచ్చుకు పోయారు. వారిని లోపలకు వెళ్లకుండా అడ్డుకునేందుకు పోలీసులు గేట్లు వేసినప్పటికీ వైసిపి కార్యకర్తలు ఆ గేట్లను తోసుకుంటూ కలెక్టర్ ఆఫీసు లోపలకు వచ్చారు. వారిని అదుపుచేయలేక పోలీసులు కూడా మిన్నకుండి పోయారు. అయితే తరువాత కలెక్టర్ ఆఫీసు లోపల గేట్లను మూసి వేసి ముఖ్యమైన నాయకులను మాత్రమే కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చేందుకు పోలీసులు అనుమతించారు. నాయకులు కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ తమీమ్‌అన్సారియాను కలిసి ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైసిపి ఒంగోలు పార్లమెంటు ఇంచార్జి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్‌తో చెలగాటం ఆడుతోందని తెలిపారు. పార్టీ జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు దాదాపు రూ.7 వేల కోట్లు ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాల్సి ఉంటే, ప్రభుత్వం చిల్లర విదిల్చుతోందని తెలిపారు. పేద విద్యార్థుల చదువు పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి లోకేష్ విద్యార్థుల భవిష్యత్తును సర్వనాశనం చేస్తున్నారని తెలిపారు. రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ విద్యార్థుల సంక్షేమాన్ని గాలికి వదిలేశారని విమర్శించారు. మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత కూటమి ప్రభుత్వం మాట తప్పిందన్నారు.

ప్రజల పక్షాన పోరాడతాం..

ప్రజల పక్షాన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిలబడి వారి సమస్యలమీద పోరాడుతుందని, పోరాడుతూనే ఉంటుందని ఆ పార్టీ ఒంగోలు పార్లమెంటు ఇంచార్జి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తరువాత పార్టీ జెండాను పార్టీ జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఎగురవేశారు. ముందుగా పార్టీ నాయకులు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో జడ్పీ ఛైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యేలు అన్నా రాంబాబు, జంకె వెంకటరెడ్డి, కుందురు నాగార్జున రెడ్డి, కసుకుర్తి ఆదెన్న, ఒంగోలు నియోజకవర్గ వైసిపి ఇంచార్జి చుండూరి రవిబాబు, కనిగిరి నియోజకవర్గ ఇంచార్జి దద్దాల నారాయణ, పిడిసిసి బ్యాంకు మాజీ ఛైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, వైసిపి ఒంగోలు నగర అధ్యక్షులు కటారి శంకర్, కార్పొరేటర్ ఇమ్రాన్ ఖాన్, ప్రవీణ్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు దుంపా రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణానికి అదనపు ఆర్థిక సాయం

- బిసి, ఎస్‌సి, ఎస్‌టి లబ్ధిదారులు వినియోగించుకోవాలి
- 15 నుంచి అదనపు సాయంపై అవగాహన
- కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి ఒంగోలు కలెక్టరేట్

గృహ నిర్మాణం చేసుకుంటున్న షెడ్యూల్ కులాలు, తెగలు, వెనుకబడిన తరగతుల లబ్ధిదారులు, పివిజిటి చెంచు లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం మంజూరు చేసినట్లు కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. గతంలో గృహాలు మంజూరైన లబ్ధిదారులు ఆర్థిక ఇబ్బందులతో పూర్తి చేసుకోలేని వారికి అదనపు ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పిఎంఎవై అర్బన్, గ్రామీణ పథకంలో ఎస్‌సి, బిసిలకు అదనపు ఆర్థిక సహాయం రూ.50 వేలు, ప్రస్తుత యూనిట్ విలువ లక్షా 80 వేల రూపాయలు, మొత్తం యూనిట్ విలువ రూ.2.30 లక్షలు వస్తుందన్నారు. పిఎంఎవై అర్బన్, గ్రామీణ పథకంలో షెడ్యూల్ తెగల వారికి అదనపు ఆర్థిక సహాయం రూ.75 వేలు, ప్రస్తుత యూనిట్ విలువ లక్షా 80 వేల రూపాయలు, మొత్తం యూనిట్ విలువ రూ.2.55 లక్షలు వస్తుందన్నారు. పివిటిజి చెంచులకు అదనపు ఆర్థిక సహాయం లక్ష రూపాయలు, ప్రస్తుత యూనిట్ విలువ 2 లక్షల 39 వేల రూపాయలు, మొత్తం యూనిట్ విలువ రూ.3 లక్షల 39 వేల రూపాయలు వస్తుందన్నారు.

అర్బన్, గ్రామీణ గృహ నిర్మాణానికి ఇస్తున్న రూ 1.80 లక్షలు, పివిటిజి చెంచులకు ఇస్తున్న రూ. 2.39 లక్షల ఆర్థిక సాయం అదనం గా ఇవ్వనుందన్నారు. ప్రభుత్వం అదనంగా మంజూరు చేస్తున్న ఈ సబ్సిడీని నాలుగు దశలలో చెల్లిస్తారన్నారు. అదనపు సబ్సిడీ విడుదల వివరాలు ఈ విధంగా ఉన్నాయన్నారు. బేస్మెంట్ నిర్మాణంలో ఎస్‌సిలు, బిసిలకు రూ.15 వేలు, ఎస్‌టిలకు రూ.22,500, పివిటిజి చెంచులకు రూ.30 వేలు ఇస్తారన్నారు. కప్పు మట్టం వరకు ఎస్‌సిలు, బిసిలకు రూ.15 వేలు, ఎస్‌టిలకు రూ.22,500, పివిటిజి చెంచులకు రూ.30 వేలు ఇస్తారని పేర్కొన్నారు. ఆర్‌సిసి కప్పు కోసం ఎస్‌సిలు, బిసిలకు రూ.10 వేలు, ఎస్‌టిలకు రూ.15 వేలు, పివిటిజి చెంచులకు రూ.20 వేలు ఇస్తారన్నారు. పూర్తి చేయటానికి ఎస్‌సిలు, బిసిలకు రూ.10 వేలు, ఎస్‌టిలకు రూ.15 వేలు, పివిటిజి చెంచులకు 20 వేలు ఇస్తారన్నారు. ఆప్షన్-3 లబ్ధిదారులైన 2289 మందికి సంబంధించి అదనపు సబ్సిడీ నియమ నిబంధనలు ప్రభుత్వం విడిగా విడుదల చేయనుందన్నారు. జిల్లాలోని ఎస్‌సిలు, ఎస్‌టిలు, బిసిలు, పివిటిజి చెంచు లబ్ధిదారులు, గృహ మొదలు పెట్టనివారు మొదలు పెట్టి ఆర్థిక ఇబ్బందుల కారణంగా నిర్మాణం నిలుపుదల చేసినవారు, ప్రభుత్వం చెల్లించే అదనపు సహాయం ఉపయోగించుకొని గృహాలు పూర్తి చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

15 నుంచి అదనపు సాయంపై అవగాహన

జిల్లాలో ఈనెల 15 నుంచి 23వ తేదీ వరకు ప్రభుత్వం అందిస్తున్న అదనపు సహాయంపై ప్రజలలో అవగాహన కలిగిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వార్డు ఎమినిటీ సెక్రటరీలు, వారి పరిధిలోని గృహ నిర్మాణ లబ్ధిదారులను వ్యక్తిగతంగా కలిసి ప్రభుత్వం విడుదల చేస్తున్న అదనపు సబ్సిడీపై అవగాహన కల్పిస్తారన్నారు. అదనపు సబ్సిడీ సంబంధిత సమస్యలు ఉన్న లబ్ధిదారులు సంబంధిత సచివాలయంలోని ఇంజినీరింగ్ అసిస్టెంట్/వార్డ్ ఎమినిటీ సెక్రటరీ లేదా మండలంలోని హౌసింగ్ సహాయక ఇంజినీర్, మండల అభివృద్ధి అధికారి, మున్సిపల్ కమిషనర్‌ను సంప్రదించాలని కలెక్టర్ కోరారు.

సంక్షేమ పథకాల అమలును

స్వయంగా పర్యవేక్షిస్తా..

డిఆర్‌డిఎ పీడీ నారాయణ

మాట్లాడుతున్న పీడీ నారాయణ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో లోపాలు ఉన్నాయనే ఫిర్యాదులు వస్తున్నాయని, ఇకపై అమలు ప్రక్రియను తానే పర్యవేక్షిస్తానని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ వెలుగు ప్రాజెక్ట్ డైరెక్టర్ టి నారాయణ పేర్కొన్నారు. బుధవారం నాడు స్థానిక టి.టి.డి.సి లో ప్రకాశం జిల్లా సమాఖ్య సర్వసభ్య సమావేశము నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు గ్రామీణ పేద ప్రజలందరికీ అందడం లేదని ఫిర్యాదులు ఉన్నాయన్నారు. ఇక నుంచి తానే పర్యవేక్షిస్తానని ఈ సందర్భంగా ప్రకటించారు. అన్ని మండలాల్లోనూ, గ్రామాల్లోనూ ఎస్‌హెచ్‌జి సభ్యుల సమావేశాలు నెలవారి క్రమం తప్పకుండా నిర్వహించకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకనుంచి క్షేత్రస్థాయిలో తానే స్వయంగా పరిశీలిస్తానన్నారు. విధుల పట్ల అలసత్వం ప్రదర్శించిన వారిని ఉపేక్షించబోనని హెచ్చరించారు. అనంతరం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ చిరుతోటి నరసింహారావు,ఎన్నికల అధికారి గా రాచర్ల ఎపియం రమేష్ బాబు,, లీగల్ కోఆర్డినేటర్ వెంకటసుబ్బయ్య మహిళా సమాఖ్య ఎన్నికల ప్రక్రియ జరిపించారు. సమాఖ్య అధ్యక్షురాలిగా గడ్డం కవిత ఉపాధ్యక్షురాలుగా పటాన్ జైనాబీ, కార్యదర్శిగా పి మేరమ్మ, సంయుక్త కార్యదర్శిగా సిహెచ్ ఝాన్సీ రాణి, కోశాధికారిగా కే నాగలక్ష్మి ఎన్నికయ్యారు జిల్లా సమైక్య మాజీ అధ్యక్షురాలు గోవిందమ్మ అధ్యక్షుడు జరిగిన సమావేశంలో 38 మండల మహిళా సమాఖ్య లోని ఓ.బి సభ్యులు, ఆఫీస్ బేరర్లు పాల్గొన్నారు.

త్రోవగుంట వేలం కేంద్రం అధికారిగా తులసి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఒంగోలు-2 (త్రోవగుంట) పొగాకు బోర్డు వేలం నిర్వహణ అధికారిగా జె.తులసి బుధవారం నాడు బాధ్యతలు చేపట్టారు. ఒంగోలు ప్రాంతీయ కార్యాలయంలో పనిచేస్తున్న ఈమె ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు త్రోవగుంట వేలం నిర్వహణ అధికారిగా పనిచేస్తున్న ఎం సత్య శ్రీనివాస్ కర్ణాటకకు బదిలీ అయ్యారు. ఇక్కడకు బదిలీపై వచ్చిన తులసిని సిబ్బంది పలువు రైతులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. రైతులకు తన శక్తివంచన లేకుండా సేవలందిస్తానని ఆమె పేర్కొన్నారు